


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
గురువారం
4-1-2024
పేజీలు7


# సింహగిరి కి ధనుర్మాస శోభ

## 11 నుంచి దారోత్సవాలు ప్రారంభం
## 14న గోదాదేవి శ్రీ రంగనాథుడు కళ్యాణం



విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగముగా ఈనెల 11 నుంచి ధారోత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభం కానుండగా ఈనెల 14 న భోగి పర్వదినాన గోదాదేవి శ్రీ రంగనాథుడు కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించి ఆలయ ఈవో ఎస్ శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. భోగీ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చేలా ఉన్నారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పెంచిన పింఛనుతో అవ్వా తాతల జీవితాల్లో వెలుగులు

- పండగ వాతావరణంలో వై.ఎస్.ఆర్.పింఛను కానుక పంపిణీ
- జిల్లాలో నెలకు రూ.50 కోట్లకు నిధుల కేటాయింపు
- జిల్లాలో లబ్ధిపొందుతున్న 1,66,829 మంది పింఛనుదారులు
- పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ



విశాఖపట్నం, జనవరి 03, మేజర్‌న్యూస్ :పేదల కష్టాలను చూసి చలించిన సీఎం తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.3 వేల పింఛనును నేడు అవ్వా తాతలకు అందిస్తున్నారని పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. పెంచిన పింఛనుతో అవ్వా తాతలు, అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ముల జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. పెంచిన పెన్షన్‌ను అట్టహాసంగా పండుగ వాతావరణంలో బుధవారం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జిల్లా స్థాయి కార్యక్రమం జరిగింది. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులకు దశల వారీగా నెలకు రూ.3వేలకు పింఛనును పెంచి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. జిల్లాలో 1,66,829 మంది పింఛనుదారులకు నెలకు రూ.50 కోట్లకు పైగా పంపిణీ చేస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. అలాగే పేదలందరికీ అన్ని సదుపాయాలను కల్పిస్తూ, సమాజంలో గౌరవంగా జీవించేలా చేశారన్నారు. గతంలో పింఛను కోసం మండుటెండలో పడిగాపులు పడుతూ, కమీషన్లు చెల్లించాల్సి ఉండేదని, ప్రస్తుతం ఎటువంటి వివక్షకు తావులేకుండా, ఒకటో తేదీనే వాలంటీరు ద్వారా నేరుగా లబ్ధిదారుని ఇంటికే పింఛను అందుతున్న విషయాన్ని వివరించారు. అందుతున్న పింఛనుతో అటు కుటుంబంలోనూ, ఇటు సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పింఛను డబ్బులు వారి స్వీయ అవసరాలకు వెచ్చించుకునే అవకాశం లభించిందని తెలిపారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం ఇదన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్ల వాత్మకమైన మార్పులు తెచ్చారని, ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేశారని, ఇంటివద్దకే పరిపాలనను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న మంచి కార్యక్రమాలను గుర్తించి, అండగా నిలవాలని కోరారు. అనంతరం వై.ఎస్.ఆర్ పింఛను కానుక గోడ పత్రికను జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతిని ధులతో కలిసి ఆవిష్కరించిన ఆయన కోనా శ్రీనివాసరావుకు దివ్యాంగ పింఛ నును, అంపవిల్లి శారదకు వితంతు పింఛనును మిగతా 2లో

## కబ్జాలకు పాల్పడితే
# నగర బహిష్కరణ

### రాజకీయ నేతల ముసుగులో ఎవరేం చేస్తున్నారో పసిగట్టాం
### నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే వారికి జైలు శిక్ష తప్పదు
### పోలీసులకు ఆదేశాలు జారీ చేసిన సీపీ రవి శంకర్



విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ :రాజకీయ నేతల పేర్లు చెప్పుకుని భూ కబ్జాలు, ఇతర మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై నగర బహిష్కరణ లేదా కఠినమైన చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ రవి శంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన పోలీసులకు పలు కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన, ఇతర కార్యక్రమాల సందర్భంగా పలు ఫిర్యాదులు అందుతున్నందున ఈ మేరకు సీపీ ఈ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూమిని, స్థానిక అధికా రాన్ని, మతపరమైన లేదా స్వచ్ఛం ద సంస్థను లాక్కోవడం, వక్ఫ్ లేదా ఏదైనా ఇతర ప్రైవేట్ ఆస్తితో సహా సంస్థ లేదా ఎండో మెంట్, వ్యక్తిగతంగా లేదా సమూహాలలో బలవంతంగా లాక్కోవడం భూ కబ్జాల క్రింద పరిగణించబడునని స్పష్టం చేశారు. “భూ కబ్జాదారుడు” అం టే ఒక వ్యక్తి లేదా పాల్పడే వ్యక్తుల సమూహంగా పరిగణిస్తామని వెల్లడించారు. భూమి ఆక్రమణకు పాల్పడడం, ఆర్థిక సహాయం అందించే ఏ వ్యక్తి అయినా భూ కబ్జాదారుడు క్రింద పరిగణింపబడ తారని గుర్తించారు. ఏదైనా వ్యక్తి భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నా లేదా నిర్మాణం కోసం దానిపై అనధికారిక నిర్మాణాలు చేపట్టినా లేదా సేకరించిన లేదా ప్రయత్నించిన , అటువంటి భూముల అద్దె, పరిహారం మరియు ఆక్రమణదారుల నుండి సేకరించబడు తుందన్నారు. నేరపూరితబెదిరింపులు ఇతర అభియోగాలు మిగతా 2లో

# విశాఖలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

### హాజరైన టీడీపీ నేతలు



విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ :టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి విశాఖలో బుధవారం ఘన స్వాగతం లభించింది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని బాధతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం చేయడానికి నిజం గెలవాలి కార్యక్రమం లో భాగంగా ఉత్తరాంధ్రలో బాధితులను పరామర్శించడానికి బుధవారం ఉదయం విజయవాడ మిగతా 2లో

# విశాఖ వ్యాలీలో వసతుల కల్పనకు పటిష్ట చర్యలు

### ప్రిన్సిపాల్, కమిటీ సభ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున-వేగంగా నూతన ఐకానిక్ -భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశాలు




విశాఖపట్టణం, జనవరి 03, మేజర్ న్యూస్ : విశాఖ వ్యాలీ స్కూల్ పరి ధిలో మెరుగైన వసతులను కల్పించాలని, మరింత ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున నిర్వాహ కులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మౌలిక వస తుల కల్పన, అదనపు భవనాల నిర్మాణం, అడ్మిషన్ల ప్రక్రియ మిగతా 2లో

# త్వరలో నెంబర్ 1 గా విశాఖ పోర్టు

- 90ఏళ్ల పోర్టు సిగలో 40రికార్డులు
- మార్చి నెలాఖరుకు 80మిలియన్ మెట్రిక్ టన్నుల రవాణా
- శర వేగంగా 22ప్రాజెక్టులు
- సీఎస్సార్ పథకం కింద 32ప్రాజెక్టులు
- త్వరలో విశాఖకు క్రూయిజ్‌లు
- 75దేశాలకు విశాఖ మీదుగా కార్గో రవాణా
- పోర్టు ఛైర్మన్ డాక్టర్ అంగముత్తు



విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ :విశాఖ పోర్టును దేశంలోనే నంబర్ 1స్థానంలో నిలబెడతామని పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎ.అంగముత్తు అన్నారు. గత 6 మాసాలుగా పోర్టులో ఎన్నో అద్భుతాలు సృష్టించామని, పోర్టు అందరి సొత్తు అని, వచ్చే మార్చి నెలాఖరు నాటికి 60నుంచి 80మిలియన్ల మెట్రిక్ టన్నుల కార్గో రవాణా సాధిస్తామని స్పష్టం చేశారు. బుధవారం పోర్టు గెస్ట్ హౌస్‌లో వార్షిక సమావేశ వివరాల్ని ఆయన మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సోలార్ పవర్ జనరేషన్‌లో 15నుంచి మిగతా 2లో

# సీఎం జగన్ పేదల పక్షపాతి.. డిప్యూటీ సీఎం రాజన్న దొర..




పార్వతీపురం,జనవరి3,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వృద్ధులకు వితంతు వుల కు వికలాంగులకు తదితర అర్హులైన అన్ని వర్గాల కుటుంబాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి జనవరి నెల నుండి ఎన్నికల నాట పాదయాత్రలో తాను ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయల పింఛన్ పెంపును అమల్లోకి తీసుకువచ్చి మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మార్చిలు పీడిక రాజన్న దొర తెలిపారు. సీఎం ఎల్లవేళలా భరత్ అనే నేను దూరంగా పేద బడుగు బలహీన వర్గాలకు కుటుంబ సభ్యుల పేదల పక్షపాతి వ్యక్తిగా కీర్తి గడించారని అన్నారు. బుధవారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని అధికారికంగా చేపట్టుగా పార్వతిపురం మన్యం జిల్లాలో పీడిక రాజన్న దొర, జిల్లా కేంద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జోగారావు చేతుల మీదుగా పెంపు పంపిణీ కార్యక్రమం లైన్స్ కళ్యాణమం డపంలో లాంచనంగా ప్రారంభమైంది. సభను ఉద్దేశించి వారిద్దరూ మాట్లా డుతూ మానవతా దృక్పథంతో సీఎం జగన్మోహన్ రెడ్డి పింఛన్లను అనుకున్న మాదిరి పెంచాలని ఫలితంగా పేద కుటుంబాల్లో ఆనంద రేఖలు విరుస్తు న్నాయని చివరాంకంలో పిల్లలపై ఆధారపడి వారి యావగింపుకు నోచుకోకుండా వృద్ధులు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జగన్మోహన్ రెడ్డి పెద్ద కొడుకు పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ వయసులో ప్రభుత్వ అందజేస్తున్న పెన్షన్ వైద్యము పౌష్టిక తిండి తినటానికి బాగా ఉపకరిస్తుందని వృద్ధులు దేమాగా నెలను గడుపుతున్నారని ఒకటో తారీకు వచ్చిందంటే జగనన్న ఎప్పుడూ పింఛన్ మిగతా 2లో

## మండలాలు వారీగా ఈ నెల 8 వరకు
# వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు

### కొత్తగా జిల్లాకు మరో 3709 పెన్షన్లు మంజూరు
### జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు




విజయనగరంబ్యూరో, జనవరి 3, మేజర్‌న్యూస్: ఈ నెల నుండి పెంచిన పించన్ 3000 రూపాయలను జిల్లా వ్యాప్తంగా 2,85,675 మంది లబ్ధిదారులకు రు.83.54 కోట్లు అందిస్తున్నామని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ. 3 వేలు అందించే కార్యక్రమంలో భాగంగా కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. లైవ్ లో జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియం నుండి లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, ఎం.ఎల్.సి ఇందుకూరి రఘురాజు పాల్గొని ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం లబ్దిదారులకు మెగా చెక్కును, సి ఎం లేఖను పించన్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్ డి ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, జీస్ డబ్లు జిల్లా కో ఆర్డినేటర్ నిర్మల దేవి, మెప్మ పి డి సుధాకర్, లబ్ది దారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో చైర్మన్ మాట్లాడుతూ సామాజిక భద్రత కింద అందచేస్తున్న “వై ఎస్ ఆర్ పించను” కానుక జనవరి ఒకటి నుంచి మరో రూ 250 లు పెంచడం ద్వారా రూ.3 వేలను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 8 రకాల ఫించన్లను వృద్ధాప్య పెన్షన్, చేనేత కార్మికుల పెన్షన్, వితంతు పెన్షన్, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్ జెండర్ల పెన్షన్, మత్స్యకారుల మిగతా 2లో

# అనకాపల్లిలో భరత్ కుమార్ ను అదరించి అఖండ విజయాన్ని అందించాలి

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపు



అనకాపల్లి, జనవరి 3, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో అనకాపల్లిలో మలసాల భరత్ కుమార్ ను అదరించి అఖండ విజయాన్ని అందించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపు ఇచ్చారు. స్థానిక రింగ్ రోడ్డు లోని పెంటకోట కన్వెన్షన్ హాల్ లో వైఎస్సార్సీపీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అనకాపల్లి వైఎస్సార్సీపీ కీ కంచుకోట లాంటిదన్నిరు. ఇక్కడి ప్రజలు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఒకింత భాదను వ్యక్తం చేస్తూ కంటతడి పెట్టడం అందర్ని విస్మయానికి గురి చేసింది. జగన్మోహన్రెడ్డి నాయకత్వం లో సైనికులా పనిచేసి వైసీపీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి, ఏపిఐడబ్యూఎ చైర్మన్ మిగతా 2లో

# అంగన్వాడీలపై నిర్బంధానికి మూల్యం తప్పదు



విశాఖపట్నం, జనవరి 03, మేజర్‌న్యూస్ :అంగన్వాడీ కార్మికులపై నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులు చేయడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ నిర్బంధానికి వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నది. అంగన్వాడీ కార్మికులు గత 22 రోజులుగా న్యాయపోరాటం మిగతా 2లో



## మహిళా ఉత్పత్తులకు
# చేయూత నివ్వాలి

### రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు




శ్రీకాకుళం, జనవరి 03, మేజర్ న్యూస్: స్వయం సహాయక బృందా ల్లోని మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు తగిన చేయూత నివ్వాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. నాబార్డ్, యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన సిక్కోలు డ్వాక్రా బజార్ - 2024 ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో స్థానిక ఎన్టీఆర్ ఉన్నత పాఠ శాల మైదానంలో బుధవారం సాయం త్రం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని డ్వాక్రా బజారుని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా మిగతా 2లో

# కబ్జాలకు పాల్పడితే నగర బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

లేదా ఎవరు చేయటానికి సహకరించినా వారు భూ కబ్జాదారుడు క్రింద పరిగణింపబడతారని వివరించారు. ప్రశాంత విశాఖ మహా నగరంలో ఏ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల పేరు వాడుకున్నా, ఇతరులు ఎవరైనా ఎటువంటి భూ కబ్జాలకు పాల్పడినా వారిపై ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ 1982 ప్రకారం పి.డి యాక్ట్ క్రింద అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. మరీ అవసరమైతే తగు చర్యలు చేపట్టి నగర బహిష్కరణ విధిస్తామని స్పష్టం చేశారు. ఒంటరి మహిళల,వితంతువుల, వృద్ధుల, పిల్లలు దూరంగా ఉన్న తల్లిదండ్రుల, ఎటువంటి ఆసరా లేని ఒంటరి కుటుంబాల వారి భూములు, ఆస్తులను కబ్జాకు ప్రయత్నిస్తే సదరు మోసం చేయుటకు ప్రయత్నించిన లేదా సహకరించిన వ్యక్తులపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదులలో భూ కబ్జాలకు ఎక్కువగా సహకరిస్తున్నట్లు చెబుతున్న పోలీసులు, అడ్వకేట్స్ , రిటైర్డ్ ఎం.ఆర్.ఓ లు, వి.ఆర్.ఓ లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఈ భూ కబ్జాలకు పాల్పడినా లేదా సహకరించినా తగు విచారణ జరిపి వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిని, అద్దె ఇళ్లు దురాక్రమణదారులను , ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తున్న ముఠాలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రత్యేక టీమ్ లతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగినదనీ, పై నేరాలకు పాల్పడినా లేదా సహకరించిన సహకరించిన వ్యక్తులు ఖచ్చితముగా జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# పెంచిన పింఛనుతో అవ్వా తాతల జీవితాల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. నగర మేయర్ మాట్లాడుతూ పేదల కోసం తపనపడే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో పేదల కోసం ఇంతలా ఆలోచించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని కొనియాడారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి పేదల కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి సంక్షేమ పథకం పేదలను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించారని, విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు పేదలకు రూ.3వేలకు పింఛను పెంపు కార్యక్రమాన్ని అమలు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ పాదయాత్రలో వృద్ధులు, మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, దశల వారీగా పింఛనును రూ.3వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ పింఛను పెంపుతో పేదవారు కూడా సమాజంలో సంతోషంగా జీవించేలా ముఖ్యమంత్రి చేశారన్నారు. ఠంచనుగా ప్రతి నెల 1వ తేదీన వాలంటీరు ఇంటికి వచ్చి అందిస్తున్న పింఛను ప్రతి పేదవారికి ఒక భరోసాని ఇస్తుందన్నారు. పారదర్శకంగా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. జెడ్.పి ఛైర్ పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ గతంలో పింఛన్లు అందుకోవడానికి వేచి ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి మారి ఇంటికే పింఛను వస్తోందన్నారు. పెరిగిన పింఛనుతో వృద్ధులకు భరోసా లభించిందని, ఒకరిపై ఆధారపడకుండా సంతోషంగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. మహిళలు, వితంతువులు, వికలాంగులు స్వతంత్రంగా జీవించగలుగుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ గతంలో రూ.2వేలు ఉండే పింఛనును దశల వారీగా రూ.3వేలకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు వెళ్తున్నారని అన్నారు. పెంచిన పింఛను కార్యక్రమం 1వ తేదీన ప్రారంభమైందని, 1,66,829 మంది వివిధ పింఛనుదారులకు రూ.50.38 కోట్లు ప్రతి నెలా వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రెండు రోజు ల్లోగా శత శాతం లబ్ధిదారులకు పింఛను అందజేయనున్నట్లు కలెక్టర్ వివరిం చారు. పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్య నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనగా, జెడ్.పి ఛైర్ పర్సన్ జె. సుభద్ర, గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డీసీఎంఎస్ ఛైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, నెడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ కె.కె.రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, పింఛనుదారులు పాల్గొన్నారు.

# విశాఖలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

నుండి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమెకు విశాఖ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి టీడీపీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఆమె కు స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, బుద్ధా వెంకన్న తెల ఎగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, నియోజక వర్గాల ఇన్చార్జులు గండి బాబ్జి, కోరాడ రాజబాబు, ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బొండా జగన్, పుచ్చా విజయ్ కుమార్ ,చోడే పట్టాభిరామ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమెకు సింహాచలం సింహాద్రి అప్పన్న చిత్రపటాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అందజేశారు.

# విశాఖ వ్యాలీలో వసతుల కల్పనకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాలపై కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధికారులతో బుధ వారం విశాఖ వ్యాలీ పాఠశాల సమావేశ మందిరంలో సమీక్షించారు. నిబంధనల మేరకు అడ్మిషన్ల ప్రక్రియలను నిర్వహించాలని, ఈ లోగా అదనపు భవనాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. నూతనంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, వీలైనంత త్వరగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ ను పరీక్షించాలని, ఇతర అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పిల్లల సంఖ్య, ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బస్సులను సమకూర్చాలని సూచించారు. క్రీడా మైదానాన్ని మరింత అభివృద్ధి చేయాలని, పచ్చదనం పెంపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ డా. ఈశ్వరీ ప్రభాకర్, డీఈవో చంద్రకళ, డీటీసీ రాజరత్నం, కమిటీ సభ్యులు డి.ఎస్. వర్మ (ఏఎంఆన్ఎస్ హెచ్.ఆర్. హెడ్), కమల్ జీత్ (కేంద్రీయ విద్యాలయం వాల్తేర్ ప్రిన్సిపాల్), టి.ఎస్.ఆర్. ప్రసాద్ (విశ్రాంత పోలీసు అధికారి), ప్రత్యేక ఆహ్వానితులు సీఎం రవి ప్రసాద్ (సి.ఎ.), వీఎంఆర్డీఏ సీఈ శివప్రసాద్, బలరామరాజు, కె. హర్ష తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నెంబర్ 1గా విశాఖ పోర్టు

(మొదటి పేజీ తరువాయి)

30మెగా వాట్ల ఉత్పత్తికి పోర్టు ఎగబాకిందని, దేశంలోనూ, ప్రపంచంలోనూ గ్రీన్ పోర్ట్‌గా విశాఖ పోర్టు పరుగులు పెడుతోందన్నారు. ట్రైన్ కనెక్టివిటీ, రోడ్డు సౌకర్యంతో పాటు విశాఖ పరిధిలో కాలుష్య నియంత్రణకు భారీ ఎత్తున మొక్కల పెంపకాన్ని చేపట్టామన్నారు. అందరి సూచనలతో మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు. విశాఖ బీచ్ పరిరక్షణకు, సందర్శకుల భద్రతకు పోర్టు కట్టుబడి ఉందన్నారు. 2025నాటికి పూర్తి స్థాయిలో క్రూయిజ్‌లొస్తాయని, పోర్టు ఆధీనంలో 22ప్రాజెక్టులు పట్టాలెక్కగా, 90ఏళ్ల పోర్టు సిగలో 40రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు.

విశాఖ నుంచి అండమాన్‌కు..!

విశాఖ నుంచి అండమాన్‌కు, అక్కడి నుంచి మలేషియా, థాయ్‌ల్యాండ్ తదితర దేశాలకు విశాఖ కేంద్రంగా క్రూయిజ్ షిప్పులు నడిచేలా కేంద్ర పర్యాటకాభివృద్ధి సంస్థతో కూడా సంప్రదింపులు జరిపామన్నారు. దేశంలో 12పోర్టుల్లో విశాఖ పోర్టును 'ది బెస్ట్'గా నిలుపుతామని అంగముత్తు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పోర్టు విజన్ డాక్యుమెంటరీని బయట పెడతామన్నారు. పోర్టులో కొన్ని బెర్తులు ఇప్పటికే పాతవయ్యాయని, వాటి నవీకరణకు ముంబయి ఐఐటీ పరిశోధకుల సహాయాన్ని తీసుకుంటున్నామన్నారు. పోర్టుల అభివృద్ధికి నిబంధనలన్నీ పాటిస్తున్నామని, విశాఖ పోర్టు ఆస్తులకు నష్టం వాటిల్లకుండా పీపీపీ ప్రాజెక్టుల్ని చర్చిస్తున్నామని, పోర్టు యాజమాన్యమే 50శాతం ప్రాజెక్టులు చేపడతుందని స్పష్టం చేశారు.

ప్రజల ఆరోగ్యంపైనే దృష్టి..!

విశాఖ ప్రజల ఆరోగ్యం దృష్టి సారిస్తున్నామని, అందుకోసం అందుబాట్లో ఉన్నంత మేర 32ప్రాజెక్టుల్ని సీఎస్సార్ పద్ధతి కింద చేపట్టామ ని పోర్టు ఛైర్మన్ తెలిపారు. విశాఖ తీర పరిరక్షణకు జీవీఎంసీతో కలిపి ప్రతి మూడు నెలలకోమారు సర్వే చేపడుతుంటామన్నారు. స్థానిక ప్రభుత్వ విభాగాలతో కలిసి అనేక పనులు చేపట్టామని ఆయన గుర్తు చేశారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) కింద గత రెండేళ్లగా రూ.70నుంచి రూ.80కోట్ల వరకు లాభాలార్జించామన్నారు. విశాఖ పోర్టు నుంచి 75దేశాలకు మెరైన్, ఆక్వా ఉత్పత్తుల్ని పంపిస్తున్నామన్నారు. ప్రైవేట్ సంస్థలతో వ్యాపారం అన్నిమార్లూ సత్ఫలితాలివ్వకపోవచ్చు కానీ లాభాలార్జించేందుకు పీపీపీ పద్ధతుల్ని నిబంధనల మేరకు ఒప్పందాలు తప్పవన్నారు. అదానీ అయినా మరే సంస్థతోనైనా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామంటూ కచ్చితంగా నిబంధనలు పాటిస్తామని, బ్యాలెన్స్ చేసుకునే వివిధ ప్రాజక్టుల్ని అంగీకరిస్తున్నామన్నారు.

ఫిషింగ్ హార్బర్ సంఘటన దురదృష్టకరం..!

దేశంలో అద్భుతమైన విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో బోట్ల దగ్ధం సంఘటన దురదృష్టకరమని పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎ.అంగముత్తు ఆవేదన వ్యక్తం చేశారు. 300ఎకరాల్లో విస్తరించి, 1000కిపైగా బోట్లున్న హార్బర్‌పై 1500కుటుంబాలు బతుకుతున్నాయన్నారు. అలాంటి చోట అసాంఘిక శక్తుల్ని ఏరిపారేసేందుకు విశాఖ పోలీస్‌శాఖ సహకారంతో గట్టి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే 55చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పోర్టు సాధించిన విజయాల్ని ఆయన గణాంకాలతో సహా వివరించారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. సమావేశంలో పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ సహా వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పింఛను పెంపు పేదవాని ఇంట ఇంపు...

## మండలాలు వారీగా ఈ నెల 8 వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్,ఒంటరి మహిళల పెన్షన్, సాంప్రదాయ చర్మకారుల పింఛను లను రు. 2750/-ల నుండి 3,000/- లకు పెంచడం ద్వారా ఫింఛన్ల పంపిణీ మొత్తం 83.54 కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరైన 3709 మందికి రు.1.11 కోట్ల ను అందిస్తున్నామన్నారు. 2019 లో 53.45 కోట్లు గా ఉన్న ఈ పించన్ నాలుగేళ్ల లో రూ. 83.54 కోట్లు కు పెరిగిందని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో చెప్పిన మాటలన్నిటినీ నిలబెట్టుకుంటూ వచ్చారని తెలిపారు. గః ప్రభుత్వం కేవలం ఎన్నికల ముందే 2 వేలకు పెంచిందని , ఈ ప్రభుత్వం విడతల వారీగా 3 వేలకు పెంచిందని పేర్కొన్నారు. గతం లో జన్మ భూమి కమిటి లకు లంచాలు ఇవ్వలేక అర్హత ఉండి కూడా పించన్ అందని వారు చాల మంది ఉండేవారని, నేడు పారదర్శకంగా రూపాయి లంచం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పించన్ అందజేస్తున్నామని అన్నారు. ప్రతి నెల 1 వ తేదీనే ప్రామాణికంగా చేసుకొని పించన్ అందజేసే రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే నని అన్నారు. నేటి నుండి 8 వ తేదీ వరకు ఫింఛన్ల పంపిణీ కార్యక్రమము ప్రతి మండలం లో పండగ లా పించన్ పంపి ణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 25 లక్షల వరకు పరిమితిని పెంచారని, చెప్పిన మాట ప్రకారం జగన్ మోహన్ రెడ్డి హామీలను నిలబెట్టుకున్నారని అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ప్రజలంతా కూడా పెద్ద కొడుకులా ఆదరించాలని కోరారు

# సీఎం జగన్ పేదల పక్షపాతి.. డిప్యూటీ సీఎం రాజన్న దొర..

(మొదటి పేజీ తరువాయి)

పంపిస్తారా అన్న నానుడికి అన్ని వర్గాలు అలవాటు పడి ఎదురుచూసే పరిస్థితి ఉందని వారి ముఖంలో చిరునవ్వు చూడటానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలు అమల్లో వెనకడుగు వేయకుండా తనదైన శైలిలో విపక్షాల ఆరోపణలు సైతం లెక్కచేయకుండా జగన్ ముందుకు పోతున్నారని గుర్తు చేశారు. పెద్ద కొడుకుగా జగన్ పాత్ర జగన్ పోషిస్తున్నారని కుటుంబ పెద్దలుగా రానున్న ఎన్నికల్లో మరో మారు సీఎంను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అన్ని విధాల పెన్షన్లను కలుపుకొని 143800 వరకు అందిస్తున్నట్లు కొత్తగా 1693 పింఛన్లు అదనంగా యాడ్ చేయాలి అందరికీ సకాలంలో వాలంటీర్లు సచివాలయం ఉద్యోగుల ద్వారా ఒకటో తారీకు ఉదయానికే అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముందుగా పలు వర్గాలకు చెందిన లబ్ధిదారులకు పెద్దల చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో దోమ పిడి పెద్దింటి కిరణ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, వైయస్సార్సీపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ వివిధ వార్డుల కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో భరత్ కుమార్ ను అదరించి అఖండ విజయాన్ని అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, వైసిపి నాయకులు మలసాల రమణారావు, గంగుపాం నాగేశ్వరరావు, మళ్ళ బుల్లిబాబు, మలసాల కిషోర్, కొణతాల

మురళీకృష్ణ, డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ రాంమూర్తి, కె.ఎం నాయుడు, ఆళ్ళ నాగేశ్వరరావు, శ్రీధర్ రాజు, సకల గోవింద, జాజుల రమేష్, కలగా లక్ష్మీ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉత్పత్తులకు చేయూత నివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించి స్టాళ్లను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్వాక్రా రుణాల మాఫీ నాలుగు విడతల్లో పూర్తి చేసిన ఘనత తమ ప్రభుత్వా నిదేనని అన్నారు. సాంప్రదాయ చేతివృత్తుల వారు మార్కెటింగ్ చేసుకునే ఆర్థిక స్తోమత వారికి ఉండబోదని, అందుకోసమే డ్వాక్రా బజారు పేరిట మహిళలు, గిరిజనులు తయారుచేసిన వస్తువులన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారు తయారుచేసిన వస్తువులను ప్రదర్శించడంతో పాటు విక్రయించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇందుకు నాబార్డు సహకరించడం ఆనందదాయకమని మంత్రి చెప్పారు. సంక్రాంతి పర్వదిన రోజుల్లో నలుమూలల నుండి నగరానికి బంధువులు వస్తుంటారని, వారందరూ వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన వస్తువులు, తినుబండారాలకు ఆయా ప్రాంతాలకు వెళ్లకుండా ఈ బజారులోనే లభ్యమయ్యేలా డి.ఆర్.డి.ఏ ఏర్పాట్లు చేసిందన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు చేసిన ఉత్పత్తులకు తగిన చేయూతను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి తెలిపారు. మీడియా కూడా దీనిపై తగిన ప్రచారం కల్పించి పెద్దఎత్తున ప్రజలు సందర్శించి వస్తువులను కొనుగోలు చేసేందుకు సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా మీడియాను కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధికల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వివిధ స్వచ్ఛంధ సంస్థలు, శాఖలు కృషిచేస్తున్నాయని, వీటికి చేయూత నివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి వివరించారు. వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ డ్వాక్రా బజారును ప్రతి ఒక్కరూ సందర్శించి విజయవంతం చేయాలని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలన్నారు. అల్పాదాయ, అట్టడుగు వర్గాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పంపిణీని కొందరు విమర్శిస్తున్నారని, ఇది వారికి తగదని హితవు పలికారు. పేదలు, అల్పాదాయ వర్గాలను ఆదుక వాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉందని రాజ్యాంగం చెబుతుందని, అందుకే ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలనువిమర్శించడం తొలగేలా ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డా. డి.వి.విద్యాసాగర్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం సూర్య కిరణ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.కృష్ణవేణి, చల్లా అలివేలు మంగ, , రౌతు శంకర్రావు, టి.కామేశ్వరి, మహ్మద్ రఫీ, మండవల్లి రవి, గుంట జ్యోతి, బాలకృష్ణ, బొడ్డేపల్లి పద్మజ, పలువురు అధికారులు తదితరులు హాజరయ్యారు.

# అంగన్వాడీలపై నిర్బంధానికి మూల్యం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ప్రభుత్వం వీరి సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరిం చాలి .కానీ దీనికి భిన్నంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. మరోవైపు కలెక్టర్ల ద్వారా శాఖాపరమైనచర్యలు తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నది. కార్మికుల ప్రజాతంత్ర హక్కును కాలరాస్తూ నేడు కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకున్నది. కార్మికులను జీవీఎంసీ శిబిరం నుండి కలెక్టరేట్ వద్ద కు వెళ్లకుండా నిర్బంధం ప్రయోగించింది. వందలాదిమంది మహిళా కార్మికులను దౌర్జన్యంగా అరెస్టులు చేయించింది. కొందరు కార్మికులు గాయాలు పాయలయ్యారు. అధికారం ఉంది కదా అని నిర్బంధ పాలన సాగిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం లేకుం డా చేసే పని ప్రజలు చేపడతారని సిపిఎం హెచ్చరిస్తున్నది. తక్షణమే ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడి యూనియన్ లతో చర్చలు జరిపి కనీస వేతనం 26,000 ,సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు తదితర ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. పోరాటం ఉధృతం కాక తప్పదని హెచ్చరిస్తున్నాము.

# అంగన్‌వాడీలతో మాట తప్పారు..

## పారిశుద్ధ్య కార్మికులతో మడమ తిప్పారు..!

## టీడీపీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్

విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ :అంగన్వాడీల విషయంలో సీఎం జగన్ మాట తప్పారు...పారిశుద్ధ్య కార్మికుల విషయంలో మడమ తిప్పారని టీడీపీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ అన్నారు. విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికుల జీవితాలను సీఎం జగన్ సర్వనాశనం చేస్తున్నారన్నారు. ఆయా కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివిగా పేర్కొన్నారు. అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని గత 23 రోజులుగా పోరాటం చేస్తున్నారని అయినా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదన్నారు. 2014 లో చంద్రబాబు అంగన్వాడీల జీతాన్ని రూ. 10,500 కు పెంచారని, ఎన్నికలు ముందు ప్రక్క రాష్ట్రంలో అంగన్వాడి వర్కర్ల జీతం కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీలకు1000 ఎక్కువ ఇస్తానని జగన్ హామీ ఇచ్చారని కానీ ఆ హామీని తుంగలోకి తొక్కారని దుయ్యబట్టారు. జీతాలు పెంచుతారని అంగన్వాడీలు జగన్ కు ఓటు వేసి గెలిపించారని, నాలుగున్నర ఏళు ్లగా ఎదురుచూసిన జీతం పెంచకపోవడంతో అంగన్వాడీలు సమ్మె కు దిగారన్నారు. అలాగే రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులు గత 9 రోజులుగా సమ్మె చేస్తున్నారని, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని జగన్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమ్మె తో రాష్ట్రం కంపుకొడుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా వైసీపీ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం తో చెలగాటం ఆడుతోందని, ప్రజల సమస్యలు ప్రక్కన పెట్టి అడుదాం ఆంధ్ర అని సీఎం జగన్ కార్యక్రమాలు పెడుతున్నారని , అడుదాం ఆంధ్ర కు రూ. 100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. జగన్ డబ్బులు దోచుకోవడానికే అడుదాం ఆంధ్ర కార్యక్రమం తీసుకువచ్చారని, రాష్ట్రంలో క్రీడా మైదానాలు అభివృద్ధి చేయకుండా అడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎందుకు నిర్వహిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం జగన్ కు పరిపాలన పై అవగాహన లేదని, స్కీములు పేరుతో రాష్ట్రంలో స్కాం లు చేస్తున్నారని చెప్పారు. జగన్ పరిపాలనలో 99 శాతం స్కాములు ఒక్క శాతం మాత్రమే స్కీములుగా ఉన్నాయన్నారు. ప్రజల పక్షాన ఉండవలసిన పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడి వర్కర్లు, పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మరో మూడు నెలలలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ చిన రెహమాన్ , మహమ్మద్ జఫ్ రుల్లా, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రామ్ తుల్లా, సంస్కృతి విభాగ అధ్యక్షులు చింతపల్లి చినపోల రావు తదితరులు పాల్గొన్నారు.

# అరకు కాఫీకి జాతీయ స్థాయి ప్రధమ స్థానం అవార్డు

## కేంద్ర మంత్రుల చేతుల మీద స్వీకరించిన జిసిసి ఎండీ సురేష్ కుమార్

(మువ్వల నూకరాజు)




గిరిజన సహకార సంస్థ (జిసిసి) సారధ్యంలో అరకు కాఫీ జాతీయ స్థాయి ఒక జిల్లా, ఒక ఉత్పత్తి ప్రధమ స్థానం 2023 అవార్డును గెలుచుకుంది. ఈ మేరకు జిసిసి వైస్ చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్, %+%. సురేష్ కుమార్ అవార్డును న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన వేడుకలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మరియు వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీద అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో అరకు కాఫీకి విశిష్ట గుర్తింపు ఇచ్చిన అధికారులకు, అల్లూరి జిల్లాలోని అరకు %ం% చింతపల్లి ప్రాంతాల గిరిజన కాఫీ రైతులకు కృతజ్ఞతలు తెలియజేసారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు, ఆదరణ తీసుకురావడంలో సహకరిస్తున్న గిరిజన రైతులు, జిసిసి సిబ్బంది సహకారం, కృషి అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా జిసిసి ఎం.డి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతీ గిరిజన కాఫీ రైతుల అభ్యున్నతి కోసం తాము చేస్తున్న కృషికి తాము ఎంతో గర్విస్తున్నామని చెప్పారు. 2022-23 కాఫీ సీజనులో సుమారు 1000 టన్నుల అరబిక పాచ్ మెంట్, అరబిక చెరీ కాఫీ గింజలను కొనుగోలు చేసి గిరిజన కాఫీ రైతులకు రూ.20.07 కోట్లను చెల్లించామని అన్నారు. ప్రస్తుతం జిసిసి సేకరించిన కాఫీ గింజలతో బహిరంగ మార్కెట్ లో విక్రయిస్తున్న అరకు వ్యాలీ కాఫీ ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో మంచి ఆదరణ లభిస్తుందని. విశాఖ, హైదరాబాద్ వంటి నగరాలతో పాటు, పలు విమానాశ్రయాలు,రైల్వే స్టేషన్లలో జిసిసి అరబికా హాట్ పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కాఫీ ఔట్ లెట్లకు పర్యాటకులు, వినియోగదార్ల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ ఏడాది సీజన్లో పాడేరు, చింతపల్లి, రంప చోడవరం డివిజన్లలోని 9 సొసైటీల పరిధిలో 1500 మెట్రిక్ టన్నుల కాఫీ గింజల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. గిరిజనులు పండించే కాఫీ గింజలు సేకరించడం, విక్రయించడంలో జిసిసి గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలను సాధిస్తోందని చెప్పారు. గత ఏడాది ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న కాఫీ రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇప్పించేందుకు జిసిసి సహకరిస్తుందని, ఇప్పటి వరకూ 3900 రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. కాఫీ రైతులకు రుణ సహాయం అందించడంతో పాటు, ధరలు ఆశాజనకంగా ఇస్తుండడం, రైతుల ఖాతాకు 24 గంటల్లో సొమ్ము జమచేస్తుండడంతో గిరిజన రైతులు జిసిసికే విక్రయించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారుగిరిజనుల నుంచి సేకరిస్తున్న కాఫీ గింజల నుంచి కాఫీ పౌడర్ ను తయారు చేసేందుకు కొయ్యూరు మండలం డౌనూరులో 4 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రిటేడ్ కాఫీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. జిసిసికి కాఫీ గింజలను విక్రయిస్తూ గిరిజన కాఫీ రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని, జాతీయ అవార్డు స్ఫూర్తితో అరకు కాఫీకి మరింత ఆదరణ లభిస్తుందని జిసిసి ఎం.డి.జి.సురేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



పరవాడ ,జనవరి 3 ,మేజర్ న్యూస్ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎన్.జగన్మోహన్ రెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నారని పెందుర్తి ఎమ్మెల్యే అది ప్ రాజ్ అన్నారు .బుధవార మండలం లో గల వెన్నలపాలెం కళ్యాణమండపం లో వై.ఎస్.ఆర్ నూతన ఫించను కానుక,పెంపు వారోత్సవాలు లో భాగంగా వై.ఎస్.ఆర్ జగనన్న పెన్షన్ కానుక 2750 నుండి 3000 నూతన పెన్షన్ లు పంపిణీ కార్యక్రమ%శీ% ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్,ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు విచ్చేసి ఫించను లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పెన్షన్ మంజూరు పత్రాలు,3000 రూపాయిలు అవ్వాతాతలకు, లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగాకుల,మత,వర్గాలు,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ను అందజేస్తున్నామనీ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ గతప్రభుత్వంలో పింఛన్ మంజూరు కావాలంటే పింఛన్ తీసుకుంటున్న వారిలో ఎవరో ఒకరు చనిపోతే గాని, క్రొత్త వారికి పింఛన్ వచ్చేది కాదు కానీ నేడు అర్హులందరికీ పింఛన్ అందిస్తున్నామనీ, అలాగే పరవాడ మండలం లో 6636 మందికి 1 కోటి 88 లక్షల 48 వేలు రూపాయిలు ఇస్తుండగా , కొత్తగా మొదటి విడత లో భాగంగా 83 మందికి 2 లక్షల 49 వేల రూపాయిలు పెన్షన్ లు నిమిత్తం మంజూరు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీఓ హేమ సుందరరావు, ఇన్చార్జి ఇఓఆర్డి అచ్యుతరావు, పరవాడ మండల సర్పంచ్ లు , ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, సచివాల యం సిబ్బంది, వాలంటీర్ లు, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సీమంతాలు పుణ్య కార్యం

### - 35 మందికి ఆర్థిక సాయం



(మువ్వల నూకరాజు)

శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ( ఎం వి పీ కాలనీ ) ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు బుధవారం డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో 35 మంది గర్భిణీలకు వస్త్రాలు, పసుపు, కుంకుమలతో ఘనంగా సత్కరించారు. అలాగే, అతిథుల చేతుల మీదుగా వారికి రూ.5 వేల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ మజ్జి శ్రీదేవి మాట్లాడుతూ, ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నరు. ఇందులో భాగంగా ఈ ఏడాది గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమం తలపెట్టాము అన్నారు.నిరు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గర్భిణీలకు సత్కారం, ఆర్థిక సాయం చేయడం పుణ్య కార్యం అన్నారు. నిరుపేదలకు కాన్పులు కోసం రూ.5 వేలు వంతున ఆర్థిక సాయం చేసాము అన్నారు. విశాఖ పట్నం లయన్స్ క్లబ్అధ్యక్షుడు ఎం.ఎం.మహేష్ మాట్లాడుతూ, సామూహిక సీమంతాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. గర్భిణీలు వైద్య సలహాలు పాటించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో లీడర్ దినపత్రిక ఎడిటర్ వి.వి.రమణ మూర్తి, ఆధ్యాత్మిక వేత్త భారతీయం సత్య వాణి లయన్స్ క్లబ్ ప్రతినిధి పి.కే.జోష్, ప్రభుత్వ మహిళా కళాశాల, పైడా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేడు సత్యనారాయణపురంలో 'టిడ్కో' గృహప్రవేశాలు

**2,744 మంది లబ్ధిదారులు.**

**చేకూరిన లబ్ధి 202.86 కోట్ల రూపాయలు**

**మంత్రి అమర్‌నాథ్ చొరవతో పూర్తయిన బృహత్తర పథకం**

**అనకాపల్లి రూరల్, జనవరి 3, మేజర్ న్యూస్:** రూపాయి.. రూపాయి కూడబెట్టి.. ఇటుక ఇటుక పేరిస్తే గాని ఇల్లు కట్టలేరు. ధనికులకు, మధ్య తరగతి వారికి సొంత ఇంటి కల నెరవేరినా.. పేదలకది అందని ద్రాక్షలాగానే ఉంటుంది. తమ సొంత ఇంటి కలలు నెరవేరుస్తారన్న ఆశతో నిరుపేద జనం అనేక ప్రభుత్వాలను గద్దినెక్కించాయి. అయితే పాలకుల చేతిలో మోసపోవడం పేదవారికి ఆనవాయితీగానే మారిపోయింది. గత ప్రభుత్వ అధినేతలు పేదలకు ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చారు తప్ప.. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న దాఖలాలు చాలా తక్కువ. మాట ఇస్తే.. మడమ తిప్పని వైయస్సార్ కుటుంబం అధికారంలోకి వచ్చాక పేదల జీవితాల్లో వెలుగులు ప్రసరించాయి. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలను తెలుసుకొని, వారికి సొంత ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని అమలు చేయాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని అధికారులు చెప్పినా ఏ మాత్రం వెరవకుండా లక్షలాది టిడ్కో ఇళ్ల నిర్మాణానికి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించుకుని ఏకంగా కాలనీలని నిర్మించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అంటే ఇది కాదా? గత ప్రభుత్వాలకు సాధ్యం కానీ ఇంతటి మహత్తర గృహ నిర్మాణ కార్యక్రమానికి బాటలు వేసిన జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారనీ చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఇదంతా ఒక ఎత్తు అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభిమాన పాత్రునిగా, ఆయన నిర్దేశించిన లక్ష్యాలను అవలీలగా చేదిస్తూ పార్టీలో, నియోజకవర్గ ప్రజలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నియోజకవర్గమైన అనకాపల్లిలో టిడ్కో ఇళ్ల నిర్మాణం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి గురువారం గృహప్రవేశాలకు సిద్ధం చేశారు. ఇప్పటివరకు అనకాపల్లి నియోజకవర్గ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం



జరగలేదు. అనకాపల్లి సత్యనారాయణపురంలో 2, 744 టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయింది. కేవలం సత్యనారాయణపురంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల లో 2,744 మంది లబ్ధిదారులకు 202. 86 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందంటే, ప్రభుత్వం పేదల పట్ల ఎంత అంకితభావంతో పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**టిడ్కో లబ్ధిదారులకు ముందే వచ్చిన సంక్రాంతి.**

టిడ్కో లబ్ధిదారులకు సంక్రాంతి ముందే వచ్చిందని చెప్పుకోవచ్చు. అత్యంత సౌకర్యవంతంగా నిర్మించిన గృహాలలోకి అడుగుపెడుతున్న వీరికి ఏ మేరకు లబ్ధి చేయకుండా తెలిస్తే ఆశ్చర్యమేస్తుంది. ఈ టిడ్కో గృహాలను మూడు రకాల కేటగిరీలుగా విభజించారు. 300 ఎస్.ఎఫ్.టి కలిగిన గృహాలకు గత ప్రభుత్వం లబ్ధిదారులకు 2. 65 లక్షల రూపాయలు చొప్పున బ్యాంకు రుణాన్ని అందజేసింది. సదరు లబ్ధిదారుడు 20 సంవత్సరాల లో కట్టవలసిన మొత్తం 7. 20 లక్షలు. అయితే ఈ ప్రభుత్వంలో 300 ఎస్.ఎఫ్.టి కలిగిన గృహాలకు 7.20 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది.365 ఎస్.ఎఫ్.టి. లబ్ధిదారుడు 50 వేల రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. అయితే ఈ ప్రభుత్వం కేవలం 25 వేల రూపాయలు చెల్లిస్తే సరిపోయింది. మిగిలిన 25 వేల రూపాయలు లబ్ధి



చేకూరినట్టు అవుతుంది.. అలాగే 430 ఎస్.ఎఫ్.టి. కలిగిన ఇల్లు పొందిన లబ్ధిదారుడు గత ప్రభుత్వంలో లక్ష రూపాయలను తన వాటాగా చెల్లించవలసి వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం 50 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించి మిగిలిన 50 వేల రూపాయలను లబ్ధి చేకూర్చింది. కాగా గత ప్రభుత్వంలో ఈ ఇళ్ల రిజిస్ట్రేషన్ ఖర్చులను లబ్ధిదారులు లబ్ధి భరించవలసి వచ్చేది. కానీ ఇప్పుడు 75 వేల రూపాయల రిజిస్ట్రేషన్ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. ఇవన్నీ ఇలా ఉండగా సత్యనారాయణపురం టిడ్కో హౌసింగ్ కాలనీలో, సురక్షితమైన మంచినీటి పథకాన్ని, విద్యుత్ సరఫరా, సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నివాసయోగ్యమైన పరిస్థితులు కల్పించారు.

**మంత్రి అమర్నాథ్ చొరవ**

టిడ్కో గృహాల నిర్మాణాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనునిత్యం పరిరక్షిస్తూ వస్తున్నారు. టిడ్కో కాలనీలో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలకు సంబంధించి ఆయన అధికారులతో పదేపదే సంప్రదింపులు జరిపారు. పేదలకు ఇస్తున్న ఇల్లు పది కాలాలపాటు చెక్కుచెదరకుండా ఉండాలన్న అమర్నాథ్ ఆశయానికి అనుగుణంగా అధికారులు పనిచేశారు

## అభిజిత్ కార్మికులకు పాత పద్ధతిలో పనులు కల్పించాలని పరిశ్రమ గేటు వద్ద ఆందోళన

**అచ్యుతాపురం జనవరి 3 మేజర్ న్యూస్:**అచ్యుతాపురం మండలం ఎస్ ఈ జెడ్ పరిధి లోగల అభిజిత్ కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. అభిజిత్ కార్మికులు ఈరోజు ఏ షిఫ్ట్ నుండి విధులు బహిష్కరించి పరిశ్రమ గేటు ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ అభిజిత్ పరిశ్రమలో పరిశ్రమ అభివృద్ధి కోసం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు పరిశ్రమ యాజమాన్యం ఈనెల ఒకటో తేదీ నుండి నెలకు 15 రోజులు మాత్రమే విధులకు రావాలని పరిశ్రమ యాజమాన్యం ప్రకటించడం చట్ట విరుద్ధం 15 రోజులు పనితో కుటుంబాలను పోషించడం చాలా కష్టదాయకం కాబట్టి కార్మికులకు పాత పద్ధతిలో పనులు కల్పించి కార్మికుల న్యాయమైన సమస్యని వెంటనే యాజమాన్యం పరిష్కరించి అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అభిజిత్ కార్మికులు శ్రీను ,రాంబాబు, చక్రధర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీ రాముని స్పర్శిత అక్షింతలు ఊరేగింపు



**అచ్యుతాపురం జనవరి 3 మేజర్ న్యూస్:**.అయోధ్య నుంచి వచ్చిన రామ స్పర్శిత అక్షింతలు నునపర్తి రామాలయానికి చేర్చిన నాటి నుండి ఈరోజు వరకు ఉదయం సాయంత్రం మంత్రోచ్చారణతో పూజ జరిపిస్తూ శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ ఈ రోజు అక్షింతలను వృద్ధిచేసి గ్రామంలో హనుమాన్ జండాలతో కలశాలను ఊరేగించటం జరిగింది. ప్రతి ఇంటి కి విషయాన్ని తెలియజేయటం ,దండోరా వేయించటం వల్ల గ్రామం అంతా పాల్గొన్నారు.ఊరేగింపు అనంతరం అక్షింతలు, రామమందిరం ఫోటో ,కరపత్రం అందించడం జరిగింది . అయోధ్య తీర్థక్షేత్ర యొక్క గ్రామ ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేసారు.అలాగే ప్రతీ ఇంటి దగ్గర కూడా జనవరి 22 వ తేదీ వరకూ ఉదయం సాయంత్రం కూడా పూజ చేసి రామనామం చెప్పాలి. 22 వ తేదీన ఆ అక్షింతలు ను ప్రతి ఒక్కరూ తలపై వేసుకోవాలి.రామాలయంలో భజనలు చేసి ఎల్ ఇ డి స్క్రీన్ పై అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ వీక్షంచాలి.సాయంత్రం ప్రతీ ఇంటి దగ్గర 5 దీపాలు వెలిగించాలని ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేశారు.సర్పంచ్ చుక్కా అనూరాధ, ఉపసర్పంచ్ యాండ్ర పైడిరాజు ""="సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, రెడ్డి చినబాబు,చీపురుపల్లి దేముడు,బిళ్ళపాటి రాము,కందుల సుబ్రహ్మణ్యం,గెడ్డం శరబయ్య,గ్రామ ,గొంప నర్సిహనాయుడు,రెడ్డి నర్సింగరావు,యాక అప్పలరాజు ,పితాని ఈశ్వరరావు, వెన్నెల అప్పలనాయుడు, ఆలయ పూజారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 5నుండిరెండవదఫా జగనన్న ఆరోగ్యసురక్ష



గరుగుబిల్లి,జనవరి3,మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష (జెఏఎస్) రెండవదఫా ఈనెల5 వతేదీన మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామం లోప్రారంభమవుతుందని మం డల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కయనీ కరోతుసాగర్ వర్మ వెల్లడించారు.ఈమేరకు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహణ కు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షద్వారా గ్రామీణ స్థాయి లోనే ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించే%శీ%దుకురాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా గత సెప్టెంబర్ 30 నుండి ప్రవేశ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైయస్ ఆర్ ఆరోగ్య శ్రీ క్రింద రూ.25 లక్షలకు కవరేజీ పెంచిన విష యాన్ని వివరించడం జరుగు తుందని తెలిపారు.అదేవిదం గా 12వతేదిన నాగూరు గ్రామ ములో,27నఎస్ ఆర్ పేటగ్రా మములో జగనన్నఆరోగ్యసుర క్ష కార్యక్రమం నిర్వహించను న్నామని డాక్టర్ సాగర్ వర్మతెలి పారు.

# 15 వ రోజు చేరుకున్న స్ స్ ఏ సమ్మే



జలుమూరు మేజర్ న్యూస్ జనవరి 03: జలుమూరు మండలం నుండి అధిక సంఖ్యలో ఏపీటీఎఫ్ సంఘం సభ్యులు నిరసనగా 18 విభాగాలతో సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కొరకు హెచ్ ఆర్ పాలసీ విధానం ద్వారా సమాన పనికి సమాన వేతనం కలిగి ఉండాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి,అధిక సంఖ్యలో జలుమూరు మండలం నుండి ఏపీటీఎఫ్ సంఘం సభ్యులు శ్రీకాకుళంలో సంఘీభావం తెలిపారు,ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్. కిషోర్ గారు, శ్రీకాకుళం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ కోరాడ వైకుంట రావు గారు%ం% టీమ్ వచ్చి స్ స్ ఏ నిరవధిక సమ్మె కు సంఘీభావం తెలిపారు,ఏ పి టీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ డి.సరస్వతి మేడం ఎంపీపీస్ లింగాలపాడు హెచ్ ఎమ్, ఏ.శ్రీనివాస్ రావు ఎంపీపీస్ గుందువలస హెచ్ ఎమ్, గారు శ్రీ బి. సింహాచలం ఏ పి టీ ఎఫ్ మండలం శాఖ జలుమూరు,

## కాంగ్రెస్ పార్టీలో నూతనంగా పదవులు చేపట్టిన నాయకులకు ఘన సన్మానం



పాయకరావుపేట జనవరి 3 మేజర్ న్యూస్:పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ సూచనల మేరకు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో పదవులు చేపట్టిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు.నూతన పదవులు చేపట్టిన నాయకుల వివరాలు మేడేటి శంకర్ రావు జిల్లా ఉపాధ్యక్షుడు, ఎన్ ఎస్ వి సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు,గుమ్మెళ్ళ గోవిందరావు జిల్లా ప్రధాన కార్యదర్శి,మారుతి నారాయణ చక్రవర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి,చింతకాయల సింహాద్రి జిల్లా కార్యదర్శి,మోర్త సింహాచలం పాయకరావుపేట మండల అధ్యక్షుడు,పోలవరపు అప్పలరాజు పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు,ప్రగడ చక్రరావు నక్కపల్లి మండల అధ్యక్షులు,మురుగుర్తి గంగరాజు ఎస్ రాయవరం మండల అధ్యక్షులు,కొప్పెర్ల వెంకటపతి రాజు కోటవురట్ల మండల అధ్యక్షులు.పదవులు పొందిన నాయకులు పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ను శాలువతో ఘన సన్మానించారు.ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడింపల్లి నూకరాజు,మద్దూరి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన ఎమ్.బుచ్చిరాజు

అచ్యుతాపురం జనవరి 3 మేజర్ న్యూస్:. మండలంలో స్థానిక పోలీసు స్టేషన్లో నూతనంగా బాత్యతలు తీసుకున్న సిఐ బుచ్చి రాజు విలేఖర్లతో సమావేశం ఏర్పాటు చేసి విలేఖర్లను పరిచాయం చేసుకున్నారు.అనంతరం అయిన మాట్లా డుతూ మండలంలో నాటుసారా, రోడ్డు ప్రమాదాలు,క్రైం రేట్లు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ ఐ ఎమ్ సన్యాసి నాయుడు, అదనపు ఎస్ ఐ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రసహాయకులకుఉద్యోగ భద్రతకల్పించాలి



గరుగుబిల్లి,జనవరి3,మేజర్ న్యూస్: క్షేత్ర సహాయకులకు ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న చారిత్రక సహాయ కులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అదేవిధంగా మ్యా%శీ%డేస్ విధా నమును రద్దుచేయాలని క్షేత్ర సహాయకుల యూనియన్ నాయకులు అల్లు అశోక్ కుమార్, నల్ల సూర్యనారా యణ నగిరెడ్డి ఆదినారాయ ణలు అన్నారు.ఈమేరకు మండల కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడా రు.క్షేత్ర సహాయకుల రాష్ట్రసం ఘం పిలుపుమేరకు ఇప్పటికే డిసెంబర్ 18న జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందుధర్నా చేయ దం జరిగిందన్నారు.యూనియ న్ పిలుపుమేరకు ఈనెల 5వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంకు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు వెళ్లడం జరుగు తుందన్నారు.క్షేత్రసహాయ కులకు కనీసవేతనం 26 వేల రూపాయలు అమలు చేయా లని పేర్కొన్నారు.పనిదినాల టార్గెట్ విధానం రద్దుచేసి క్షేత్రసహాయకులకు ఉద్యోగ భద్ర త కల్పించాలన్నారు.ఈసమా వేశంలో క్షేత్రసహాయకులు బొద్దాన శంకర్రావు,యేగిరెడ్డి పొలినాయుడు,బూరి దాలినా యుడు,మర్రాపు శంకరరావు, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## పర్లాం గ్రామంలో ఆడుదాం ఆంధ్ర



జలుమూరు జనవరి 03 మేజర్ న్యూస్ :జలుమూరు మండలం పర్లాం గ్రామం లో ఆడుదాం ఆంధ్ర ఆటలు సర్పంచ్, ఎంపీటీసీ చేతులు మీదిగా జరిగాయి, ఈ కార్యక్రమనికి గ్రామ నాయకులు,హాజరైరు ఈ కార్యక్రమనికి పి ఈ టీ మాట్లాడుతూ, ఆటలు మన శరరానికి ఎంతో ఉల్లాసని ఉత్సహస్తావని ఇస్తావని అన్నారు,గ్రామం లో గెలిచిన వారికీ మండల స్థాయిలో పోటీ ఉంటుంది అన్నారు,ఇలాంటి కార్యక్రమలు ఒక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు మొదలుపెట్టడం ఎంతో శ్రేయస్కరం అని కొనియాడారు,సర్పంచ్ త్రినాధరావు , ఎంపీటీసీ, పి ఈ టీ, గొండు లత, సెక్రటరీ, సచివాలయం సిబ్బంది,యాత్,పాల్గొన్నారు,

## పింఛన్లపంపిణీకి సంబరాలుఎందుకో



గరుగుబిల్లి,జనవరి3,మేజర్ న్యూస్:అవ్వ,తాతలకు మోసం చేసినందుక పింఛన్ల పంపిణీ లోసంబరాలు చేసుకుంటు న్నారా అని మండలతెలుగు దేశంపార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడా రు.సామాజిక పెన్షన్లు 2750 రూపాయలు నుండి 3000 వేల రూపాయలు చేసినందుకు గ్రామాల్లో సంబరాలు చేసుకోవ దం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు నేను ముఖ్య మంత్రి అవ్వగానే 3000 రూపాయలు పెన్షన్ పెంచుతా మని ఉపన్యాసాలు ఇచ్చిన ముఖ్యమంత్రి గెలిచిన తర్వా త సంవత్సరానికి 250 రూపా యలు పెంచుతూ పోతానని అవ్వ తాతలకు మోసం చేశారని పేర్కొన్నారు.ప్రతి పెన్షనర్ కు 30 వేల రూపా యలు కోతపెట్టారని ఆరోపించారు,మూడువేల రూపాయ లు పెన్షన్ వస్తుందని చాలా మంది ఎదురుచూస్తూ కాలం చేశారని ఎన్నికలు ముందు 3000 రూపాయలు చేసినా వచ్చే ఎన్నికల్లో అవ్వతాతలు తగిన గుణపాఠం చెప్తారని ఈసందర్భంగా మధుసూద నరావు అన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి



అచ్యుతాపురం జనవరి 3 మేజర్ న్యూస్..ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర అనుభవాలను స్మరించుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారిశెట్టి వెంకట అప్పారావు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలతో పుష్పాంజలి సమర్పించి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట అప్పారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో విద్యా రాణిగా భారత విద్యా రంగ చరిత్రలో నిలిచారన్నారు. భారత దేశ ఆనాటి సామాజిక వ్యవస్థలైన వర్ణ వ్యవస్థలో అణచివేత, అవమానం, మహిళల దాష్టికం నుండి చైతన్యవంతమైన విద్యా దీప్తిగా ఎదిగి నేటి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఆదర్శవంతమయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే మాస్కులు ధరించి అలరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శరగడం భాగ్యలక్ష్మిశివబాపు నాయుడు, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ ఆడారి అనంతరావు పాల్గొన్నారు.

## ఉల్లిభద్రలో ఆరోగ్య శ్రీకార్డులు పంపిణీ



గరుగుబిల్లి,జనవరి3,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో బుధవారం డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి ప్రభు త్వం నూతన ఫీచర్స్ తో విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను వాలంటీర్లు,ఆశా వర్కర్లు, పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామపంచా యతీ కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు మాట్లాడు తూ ఇంతవరకు ఐదులక్షల రూపాయలు వరకు ఉన్న ఆరోగ్యశ్రీపథకంను 25లక్ష ల రూపాయలకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచడం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన ఈకార్డుల ను పంపిణీ చేయాల్సి ఉందని వాలంటీర్లకు ఆశవర్కర్లకు గ్రామపంచాయతీ కార్యదర్శి సూచించారు.ఆరోగ్యశ్రీ పథ కంలో 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం చేయిం చు కోవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వాలం టీర్లు,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీకా కార్యక్రమం తనిఖీ



గరుగుబిల్లి,జనవరి3,మేజర్ న్యూస్: మండలపరిధిలోని చినగుడబ,ఎస్ఆర్ పేట గ్రామా ల్లో టీకాకార్యక్రమాన్ని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు బుధవా రం ఆకస్మికంగా తనిఖీచేశారు. టీకాకు అర్హులైన పిల్లలు, గర్భిణీల వివరాలు రికార్డులో, ఎమ్ సిపి కార్డులో పరిశీలించా రు. పిల్లలకు టీకావేయాల్సిన గడువు తేదీలను నిశితంగా పరిశీలించి వేయాల్సిన టీకాలను మరియు వ్యాక్సిన్ వయల్స్ ను వ్యాక్సిన్ క్యారి యర్ లో తనిఖీచేశారు. అత్యవసర మందులకిట్ ల ( ఏఈఎస్ఐ) ను పరిశీలిం చారు.యూవిన్ పోర్టల్ ను పరిశీలించి టీకావివరాలన్నీ ఆన్లైన్ నమోదు చేయాలన్నా రు.ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ శీతాకాలం నేపథ్యంలో పిల్లల్లో శ్వాస సంబంధమైన సమస్య లు గుర్తించాలని వీటికి సంబం ధించిన సాన్స్ సర్వేద్వారా ఐదేళ్ళలోపు పిల్లల్లో న్యుమో నియా లక్షణాలను గుర్తించా లని,పిసివి వ్యాక్సిన్ అర్హులైన పిల్లలందరికీ ఖచ్చితంగా పూర్తిచేయాలన్నారు.అక్కడ ఉన్న గర్భిణీలతో మాట్లాడి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.హైరిస్క్ గర్భిణీ లపట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శి పువ్వల శిరీష,ఏఎన్ఎమ్ లు రమ ణమ్మ,ఈశ్వరమ్మ, సిహెచ్ఓ లు మౌనిక,ఇంద్రాణి,ఆశాకార్య కర్తలు వున్నారు.

## ముడుపులు చెల్లిస్తేనే విద్యుత్ మీటర్లు లేదంటే అప్లికేషన్ రిజెక్ట్



పాయకరావుపేట జనవరి 3 మేజర్ న్యూస్.పాయకరావుపేటలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు విద్యుత్ మీటర్ల కొరకు అర్జీ పెట్టుకున్న అర్జీదారులు ముడుపులు చెల్లిస్తేనే మీటర్లు ఇస్తామంటూ విద్యుత్ ఏ.ఈ ఎం.నాగేశ్వరావు డిమాండ్ చేస్తున్నారంటూ పలువురు బాధితులు వైకాపా నాయకుడు పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందున్న రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. అవినీతికి పాల్పడుతున్న ఏ.ఈ ను సస్పెండ్ చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాధితులు రోడ్డు పైన ధర్నా చేస్తున్న సమయంలో కొంత సమయం ట్రాఫిక్ జామ్ కాగా వెంటనే పోలీసులు వచ్చి బాధితులతో మాట్లాడి పరిస్థితిని అదుపు చేశారు.అనంతరం బాధితులు దాసం శ్రీమన్నారాయణ,జే. మహేష్,ఏ.ఎన్. రాజు,షరీఫ్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ మీటర్ల కొరకు తమను డబ్బులు ఇవ్వాల్సిందిగా ఏ.ఈ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోయారు.ఇంకా తమలాంటి బాధితులు చాలామంది ఉన్నారు అని వారు కూడా బయటకు వస్తారని తెలిపారు. విద్యుత్ ఏ.ఈ నాగేశ్వరావు పై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ బాధితులు విద్యుత్ ఏ.డి వై.వి లక్ష్మీనారాయణకు,అలాగే పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజుకు ఫిర్యాదు చేశారు

## ఇంటింటికి జనసేన క్యాలెండర్



.. భీమిలి జనవరి 3 మేజర్ న్యూస్..... భీమిలి నియోజకవర్గం జీవిఎంసీ 2వ వార్డు లో జనసేన భీమిలి ఇన్చార్జ్ పంచకర్ల సందీప్ ఆదేశాలు మేరకు భీమిలి నియోజకవర్గం 2వ వార్డు అధ్యక్షులు నీలపు శంకర్ రెడ్డి అదెవర్యం లో విడధాసరిపేట,నమ్మివాని పేట,వలందపేట,గ్రామాలలో ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇంటి ఇంటికి జనసేన పార్టీ కాలెండర్స్ అందజేయడం అందజేయడం జరిగింది. అలగే మన గ్లాస్ గుర్తు ను ఇంటి ఇంటికి తెలిసే విధంగా పని చేస్తాం అని ప్రజలకు తెలిజేయడం జరిగింది. అలాగే జనసేన మరియు టీడీపీ కూటమిలో ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడగడం జరిగింది. పార్టీ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేసారు.ఇలాగే అందరు జనసేన పార్టీ కోసం పని చేసి జెనసేన పార్టీ ని అధికారం లోనికి తీసుకొని రావాలి అన్నారు.

## వికలాంగుడికి సైకిల్ రక్షాను అందించిన ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్.

పాయకరావుపేట జనవరి 3 మేజర్ న్యూస్.పాయకరావుపేట మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ తరపున పాస్టర్ ప్రేమదాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేట టౌన్లో శివాలయం పక్క వీధిలో పూరిపాకలో నివాసముంటున్న దుర్గారావు అనే వికలాంగునికి 15 వేలు విలువచేసే సైకిల్ రిక్షాను మరియు ఒక నెలకు సరిపోయే బియ్యం,నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గారావు గత 8 సంవత్సరాలుగా కాళ్ళుచేతులు పడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రాగానే మానవతా దృక్పధంతో స్పందించి ట్రస్ట్ తరపున ఈ సహాయం అందించడం జరిగిందన్నారు.ట్రస్ట్ ద్వారా అందించిన సహాయాన్ని బట్టి పలువురు మండలంలోని పెద్దలు హర్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాస్టర్ ప్రేమ్ కుమార్,పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ అభిషేక్, పాస్టర్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## 3000 రూపాయలు వైయస్సార్ పెన్షన్ కానుక

నాతవరం మేజన్ న్యూస్ నాతవరం మండలంలో వైయస్సార్ పెన్షన్ కానుక 3000 రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, మండల కేంద్రంలో ఈరోజు వైఎస్ఆర్ పెన్షన్ కానుక 3000 రూపాయలు అందిస్తున్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా ?3,000 ఇవ్వడం ఎంతో అందంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో మళ్లీ వైయస్సార్ పార్టీకే ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీపీ సాగిన లక్ష్మణ్మూర్తి ,వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి, జడ్పిటిసి అప్పల నరస, సర్పంచ్ గొలగాని రాణి,ఉప సర్పంచ్ కరక రాజు ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు

# సావిత్రి బాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాస రావు



విజయనగరం టౌన్ జనవరి 3:సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ని అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం సావిత్రి బాయి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న సావిత్రి బాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని పేర్కొన్నారు.. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసని,కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు.పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని పేర్కొన్నారు.మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయన్నారు . ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు, పేదల కోసం జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారన్నారు.. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారన్నారు.1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు.దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించారన్నారు.ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులాలకి చెందిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడా రని కొనియాడారు.. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో మరణించారని,.ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడ న్నారు.సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసిందన్నారు.పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు .జిల్లా యూత్ అధ్యక్షులు బొబ్బాది చంద్రనాయుడు తదితరులు పాల్గొన్నా

### భువనేశ్వరికి ఎయిర్ పోర్టులో స్వాగతం పలకిన..
## యలమంచిలి టిడిపి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు



**అచ్యుతాపురం జనవరి 3 మేజర్ న్యూస్:.** నిజం గెలవాలి కార్యక్రమానికి శ్రీకాకుళం విజయనగరం యాత్రలో భాగంగా బుధవారం విశాఖపట్నం ఎయిర్ పోర్ట్కు వచ్చిన నారా భువనేశ్వరిని యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి కలిసి యలమంచిలి నియోజకవర్గ సమస్యలు పై ఆమెకు తలియ పరిచారు.

## మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే



విజయనగరం టౌన్ జనవరి3(మేజర్ న్యూస్):మహిళల విద్యను ప్రోత్సహించి అందుకోసం చారిత్రక పోరాటం నడిపిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని జనసేన నేత గురాన అయ్యలు కొనియాడారు.సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూసావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలు మాత్రమే కాదని.. ఆమె రచయిత్రి, కవయిత్రి, సామాజిక కార్యకర్తగా కుల, మత, లింగ బేధాలు లేకుండా సమాజంలోని మహిళలు, బడుగు బలహీన వర్గాల బాగు కోసం శక్తివంచన లేకుండా ఎంతో కృషి చేశారని కొనియాడారుఈ కార్యక్రమంలో జనసేన సైనికులు ఏంటి రాజేష్ , అడబాల వేంకటేష్ నాయుడు , పృథ్వీ భార్గవ్, గురజాపు వేంకటేష్ , కంది సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఆహార నియమాలు పాటించాలి



అనకాపల్లి, మేజర్ న్యూస్:ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఆహార నియమాలు పాటించడం మంచిదని వైద్య నిపుణులు న్యూరోఫిజిషియన్ డాక్టర్ బుద్ధ సాయి సందీప్ అన్నారు. స్థానిక జార్జి క్లబ్ మీటింగ్ హాలులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.గౌరీపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా వైద్య నిపుణులు న్యూరోఫిజిషియన్ డాక్టర్ సాయి సందీప్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు శాఖా ఆహారం అలవాట్లు మంచిదన్నారు. మాంసాహారం అలవాటు ఉంటే వారానికి ఒకసారి మాత్రమే మితంగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉండదని ఆయన అన్నారు. దీంతో ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. డాక్టర్ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ఏమి నియమాలు పాటించాలో వివరించారు. అంతకుముందు అసోసియేషన్ సభ్యులు ఏ నెలలో జన్మిస్తారో అదే నెలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగానే జనవరి నెలలో జన్మించిన సభ్యునికి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎం.ఎస్.వి.స్వామి, బి.ఎల్.ఎన్ శర్మ, విల్లూరి సత్యనారాయణ, మహేశ్వరరావు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల ఆందోళనతో
## అట్టుడికిన అనకాపల్లి



అనకాపల్లి జనవరి 3, మేజర్ న్యూస్:అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఆందోళన రోజురోజుకు తీవ్రతరమవుతుంది. అనకాపల్లి నాల్గు రోడ్డుల కూడలి (నెహ్రూ చౌక్ జంక్షన్) లో బుధవారం అంగన్వాడీ లు అందోళన చేపట్టి బైటాయించారు. గత 22 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆందోళన ఉధృతం చేశారు. సిఐటియు కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన చేపట్టారు. అక్కడ బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్తల నినాదాలతో అనకాపల్లి పట్నం మారుమ్రోగింది. వేలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు బైటాయింపు చేయడంతో పోలీసులు ట్రాఫిక్ ని మళ్లించారు. తమ డిమాండ్లు సాధించేవరకు పోరాటం ఆగదని అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐటీయూసీ కూడా తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి ఆందోళన పాల్గొన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నాగశేషు ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి అంగన్వాడీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాల్గు రోడ్డులలో పోలీసులు భారీ గా మోహరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం, డి వెంకన్న, ఏఐటీయూసీ వై. ఎన్ భద్రం, కోన లక్ష్మణ, అంగన్వాడీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్ షీట్లనువెంటనేక్లియర్ చెయ్యాలి



గరుగుబిల్లి,జనవరి3,మేజర్ న్యూస్: కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు సరఫరా చేసి న ధాన్యంకు సంబంధించిన ట్రక్ షీట్ లను వెంటనే క్లియర్ చెయ్యడముతో పాటు,లారీల తో వచ్చిన ధాన్యమును ఎప్పటికప్పుడు అన్లోడ్ చేయా లని పార్వతీపురం మన్యంజిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు అన్నారు. మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామ సమీపం లోని శ్రీవెంకటదుర్గ మోడ్రన్ రైస్ మిల్లును బుధవారం తనిఖీ చేశారు.ఈసందర్భంగా జాయిం ట్ కలెక్టర్ మాట్లా డుతూ పెండింగ్‌లో ఉన్న అన్నిట్రక్ షీట్లను తక్షణమే క్లియర్ చేయా లని మిల్లుయ జమానులు గొట్టాపు త్రినాధరావు,గొట్టాపు స్వామినాయుడులను ఆదేశించారు. ఈసందర్భముగా మిల్లుయజమానులు కొన్ని సమస్యలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసు కువచ్చారు.మిల్లులువద్ద వెంట నే అన్‌లోడ్ అయ్యేలా చూడా లని,సమస్యలుంటే సంబంధిత అదికారులతో మాట్లాడి పరిష్క రించాలని కస్టోడియన్ అధికా రులను ఆదేశించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో విఆర్ఓ తట్టికోట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ రామా ప్రచారం



....తగరపువలస జనవరి 3 మేజర్ న్యూస్ తగరపువలస, చిట్టివలస రామాలయం మెయిన్ రోడ్ నుండి ఆంధ్ర బ్యాంక్ మీదుగా కాలినడకన ఆదర్శ్ నగర్ పుర వీధుల్లో శ్రీరాముని యొక్క జీవిత చరిత్ర గురించి చెప్తూ, శ్రీరాముని యొక్క భావజాలాలు ప్రతి హిందువు పాటించాలని, ప్రతి మానవుడు హిందూ ధర్మాన్ని పాటించాలని, హిందువులందరూ ఐక్యంగా ఉండి భక్తి భావాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో ప్రవచకులు రామకృష్ణ ఆనంద్, జిల్లా పశు గణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు,కొప్పల రమేష్,తమ్మిన రాము మణికంఠ స్వీట్స్ నాగరాజు, గాడు వెంకటనారాయణ కంటు భుక్త రామానాయుడు, రాధిక అప్పారావు,రాజారావు,గాడు వెంకట్రావు,కనకల అప్పలరాజు మరియు కేబుల్ వెంకట్రావు బోని గణేష్ తదితరులు పాల్గొన్నారు...

## కొంకడివరంలోఅయోధ్య రామునిఅక్షింతలుపంపిణీ




గరుగుబిల్లి,జనవరి3,మేజర్ న్యూస్: అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్షిత అక్షి%శీ%త లను మండల పరిధిలోని కొంకడివరం,సీతారాంపురం గ్రామాల్లో బుధవారం పంపిణీ చేశారు.ఈమేరకు శ్రీసీతారా మభజనమండలి సభ్యులు గులిపల్లి చినతిరుపతిరావు, సూర్యకుమారి దంపతులు,బడే త్రినాధరావు,సుధారాణి దంప తుల ఆధ్వర్యంలో భజన చేసుకుంటూ అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామస్పర్షిత అక్షింత లను గ్రామములోని ఆయా వీధులలో ఇంటింటికి పంపిణీ చేశారు.అదేవిధముగా జైశ్రీరా మ్, జైశ్రీరామ్,జైజై శ్రీరామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ ఈఅక్షింతలను పంపిణీ చేయ డం జరిగిందన్నారు.ఈకార్యక్ర మంలో కొంకడివరం గ్రామపం చాయతీ సర్పంచ్ అల్లు అప్పల నాయుడు తోపాటు శ్రీసీతారా మభజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఫించన్లు ఇవ్వడంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నిదర్శకుడు జగనన్న



పద్మనాభం,జనవరి3, మేజర్ న్యూస్ : గతంలో పాదయాత్రలో ఫించన్లు పెంచుతానని వృద్దులకు ఇచ్చిన మాటను నిలబట్టుకొన్న నిదర్శకుడు రాష్ట్ర సి.ఎం.జగనేనని భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు అన్నారు.బుదవారం మండల కాంప్లెక్స్ లో ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఫించనను మూడు వేలకు పెంచారని , దీనిని ప్రజలు రాష్ట్రమంతా పండగలా నిర్వహించుకుంటున్నారని ఆయన అన్నారు. జగన పాలనలో ప్రతి పేదవాడి ఇంటిలో ప్రతి రోజు పండగలా ఉంటుందని ఆయన అన్నారు. ఎంపీపీ రాంబాబు, వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ జగన పాలన ఓ.విశ్వసనీయతకి నిదర్శనమని అన్నారు. ఫించన్లు పంపిణీలో జగన్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ గత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పై తీవ్రమైన విమర్శలు చేసారు. అనంతరం కొత్తవి, పాతవి కలిపి 8148 మందికి ఫించన్లు అందజేశారు. అనంతరం ఫించనదారులకు ఆత్మీయ ప్రేమ విందును అందజేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపిటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన వైయస్సార్ పింఛన్లు పంపిణీ చేసిన.ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస . మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కారు బండి శ్రీనివాసరావు హాజరయ్యి ఆయన చేతుల మీదుగా నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పింఛన్లు కానుక ప్రతి ఏటా పింఛన్లు సొమ్ము పెంచడంతో 3000 రూపాయిలు వరకు పెన్షన్ పెంచి దేశం లో ఎక్కడ లేని విందంగా అర్హులు అయిన ప్రతి ఒకరికి వాలంటీర్ ద్వార ఇంటి ఇంటికి అందజేస్తున్నారు అని అన్నారు. మరియు నూతన పింఛన్లు మంజూరు చేయడంతో రాష్ట్రంలో పింఛన్లు పండగ జరుగుతుందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో రాజకీయ బేధాలు లేకుండా అన్ని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నారని.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అవ్వ,తాతలకు వికలాంగులకు,వితంతువులకు,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తూన్నారు అని, అండగా నిలుస్తున్నారని,2024 ఎన్నికలలో కూడా జగన్ మోహన్ రెడ్డి గారిని గెలిపించాలి అని ఆయన కోరారుఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, %గ్రూజ% నెక్కల శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పల్లా భీష్మ, గొరపల్లి రవి, తుమ్మికపల్లి కొండలరావు, ముఖ్యనాయకులు,సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భువనమ్మ భరోసా



విజయనగరం టౌన్ జనవరి3(మేజర్ న్యూస్)టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. బొబ్బిలి నియోజకవర్గం, తెర్లం మండలం, పెరుమల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ కార్యకర్త మైలేపల్లి పైడియ్య(50సం.లు) 2023 అక్టోబర్ 2న మరణించాడు. బాధిత కుటుంబాన్ని భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. పైడియ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పైడియ్య కుమారుడు రాంబాబు, కోడలు భారతితో భువనేశ్వరి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయామని వారు వాపోయారు. టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుండి పైడియ్య టీడీపీ జెండాను తప్ప మరే ఇతర జెండా పట్టలేదని వివరించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రూ.3లక్షల చెక్కును ఇచ్చి ఆర్థిక సాయం అందించారు. పైడియ్య కుమారుడు తమ ఇల్లు పాడైపోయిందని, కొత్త ఇల్లు కట్టించుకునేందుకు సాయమందించాలని భువనేశ్వరిని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా ప్రభుత్వ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెర్లం మండలం కార్యకర్తలు పెద్దఎత్తున పైడియ్య ఇంటి వద్దకు చేరుకుని భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కొత్తవలస సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి తహసిల్దార్ శ్రీనివాసు మిశ్రా. విశ్రాంతి ఉపాధ్యాయిని దంతులూరి రమాదేవి మరి కొంతమంది ఉపాధ్యాయులు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. .ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసు మిశ్రా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో విద్యా రాణిగా భారత విద్యా రంగ చరిత్రలో నిలిచారన్నారు. భారత దేశ ఆనాటి సామాజిక వ్యవస్థలైన వర్ణ వ్యవస్థలో అణచివేత, అవమానం, మహిళల దాష్టికం నుండి చైతన్యవంతమైన విద్యా దీప్తిగా ఎదిగి నేటి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఆదర్శవంతమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రమేష్ ఆర్ఎస్ డీటీ అప్పారావు సీనియర్ అసిస్టెంట్ ఇబ్రహీం గంగాధర్ వీఆర్వోలు రామానుజం కృష్ణ మోహన్ సరోజిని కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### గోవాడలో భక్తిశ్రద్ధలతో
## మేలుకొలుపు పూజలు

చోడవరం, జనవరి 3, మేజర్ న్యూస్- మండలంలోని గోవాడ గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు వలె బుధవారం గ్రామంలోని భక్తులందరూ కలిసి రామాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి, రామ నామ సంకీర్తనలు, భజనలు నిర్వహించారు. అనంతరం రామాలయంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు జరిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, భజన బృందా సభ్యులు, ఇలా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యుత్ ఏ.ఈ పై వచ్చిన అవినీతి ఆరోపణల పై
## విజిలెన్స్ అధికారులు విచారణ.



పాయకరావుపేట జనవరి 3 మేజర్ న్యూస్.పాయకరావుపేట విద్యుత్ ఏ.ఈ ఎం. నాగేశ్వరావు పై వచ్చిన అవినీతి ఆరోపణల పై బుధవారం విజిలెన్స్ అధికారులు ఎస్.ఐ ప్రభాకర్ రెడ్డి విచారణ చేపట్టారు.విద్యుత్ మీటర్ల కొరకు తమ వద్ద డబ్బులు డిమాండ్ చేశారు అంటూ ఆరోపించిన బాధితుల్ని విచారించి లిఖితపూర్వకంగా వారి వద్ద నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు.అయితే ఆరోపణలు ఎదురుకుంటున్న విద్యుత్ ఏ.ఈ నాగేశ్వరావు సెలవులో ఉండటం వల్ల అధికారులు ఆయనను విచారించలేదు.

## ఘనంగా డైట్ లో సావిత్రిబాయి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



భీమునిపట్నం, జనవరి 03, మేజర్ న్యూస్ : భారత స్త్రీ కీ విద్యను పరిచ యం చేసిన మహా మాత సావిత్రిబాయి ఫులే అని డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. సావిత్రిబాయి జన్మ దినోత్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణచివేతకు గురవుతున్న మహిళలహక్కుల కోసం పోరాటాలు నిర్వహించిందని అన్నారు .అగ్రవర్ణ, బ్రాహ్మణ వాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు .బాలికల విద్య కోసం అనేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి వేలాది మందికి విద్యాదానం చేసిన ఘనత సావిత్రి బాయి పూలేకదక్కిందన్నార.దళిత స్త్రీలపై జరిగే అత్యాచారాలు సతీసహగమనం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని ఆమె సేవలను కొనియాడారు . ప్లేగు వ్యాధితో బాధపడుతున్న అనేకమంది చిన్న పిల్లల కు వైద్య సహాయం చేస్తూ చివరకు ప్లేగు వ్యాధి సోకి చనిపోయిందని అన్నారు. చాత్రోపాధ్యయులు ఆమె సేవలను స్లాగిస్తూ పలు గీతాలు ఆలపించారు. వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ నిరక్షరాస్యురాలుగా వివాహ జీవితం ప్రారంభించి, భర్త సహకారంతో చదువుల తల్లి గా మారిందని అన్నారు. సమాజానికి మంచి చేయాలనుకున్నపుడు ఎటువంటి అవంతరాలైనా ఎదుర్కొనే ధైర్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. త్రినాధ రావు, పి. హరిణి, యమ్. మమహాలక్ష్మి, జె. మాధవి, సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

### విమానాశ్రయంలో నారా భువనేశ్వరి ని కలిసిన కోరాడ



భీమునిపట్నం, జనవరి 03, మేజర్ న్యూస్ : నిజం గెలవాలి కార్యక్రమం కొరకు ఉత్తరాంధ్ర పర్యటనకు విచ్చేసిన శ్రీమతి నారా భువనేశ్వరి అమ్మగారి ని విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు. వారితోపాటు ఉత్తరాంధ్ర టి.డి.పి. నాయకులు పాల్గొన్నారు.

సూర్య
విశాఖపట్నం, గురువారం 4 జనవరి 2024

# నగర మేయర్‌ను కలిసిన బంగ్లాదేశ్ డిప్యూటీ హై కమిషనర్





**విశాఖపట్నం, జనవరి 03, మేజర్‌న్యూస్:** బంగ్లాదేశ్ డిప్యూటీ హై కమిషనర్ షెల్లీ సాలిహిన్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ని జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య భారత్, బంగ్లాదేశాల మధ్య సంబంధ బాంధవ్యాలను మరింత అభివృద్ధి పరచడంలో భాగంగా వివిధ అంశాలపై వారిరువురూ చర్చించారు. ముఖ్యంగా ఎడ్యుకేషన్, టూరిజం, కల్చర్, వ్యాపార అభివృద్ధి, మెడికల్ టూరిజం మరియు జనరల్ టూరిజం మొదలగు అంశాలు గూర్చి చర్చించుకున్నారు. అలాగే ఆంధ్ర యూనివర్సిటీలో చాలామంది బంగ్లాదేశ్ విద్యార్థులు చదువుతున్నారని డిప్యూటీ హై కమిషనర్ వివరించారు. ఏప్రిల్ 14వ తేదీన బంగ్లాదేశ్ నూతన సంవత్సర వేడుకలు ఉన్నందున ఇక్కడ బంగ్లాదేశ్ విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీలో ఆ వేడుకులు జరుపుకొవడానికి అనుమతి ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. టెక్స్టైల్ పరిశ్రమ సంబంధించిన వ్యాపార కలాపాలను ఇరుదేశాల మధ్య అభివృద్ధి చేయవచ్చని, ఈ రెండు దేశాల మధ్య బాంధవ్యాలు మంచిగా ఉన్నందున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయవచ్చునన్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమానికి, విద్యకు, ఆరోగ్యానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలకు మరిన్ని సేవలు అందించడం స్వయంగా ఆంధ్రప్రదేశ్లో పరిశీలించామని ఇదే పద్ధతిని బంగ్లాదేశ్ అవలంబించేందుకు కృషి చేస్తామని ఆయన మేయర్ కు తెలియజేశారు. తదుపరి నగర మేయర్ మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య వ్యాపార అభివృద్ధికి తప్పకుండా కృషి చేయడం జరుగుతుందని, ఎంతోమంది బంగ్లా దేశ ప్రజలు విశాఖలో తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, జివిఎంసి పరంగా వారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు కూడా కల్పిస్తున్నామని ఆయనకు వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ అభివృద్ధిలోకి వచ్చిన తర్వాత ఇరుదేశాల మధ్య మరింత వ్యాపారభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో విద్య, వైద్య, సంక్షేమం వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్రజలకు గ్రామ, వార్డు సచివాలయ సంస్థ ద్వారా మెరుగైన సదుపాయాలు అందిస్తున్నామని డిప్యూటీ హై కమిషనర్ కు మేయరు వివరించారు విశాఖ నగరంలో విద్యుత్తును ఆదా చేస్తూ లేండ్ బేస్ మరియు ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థను జివిఎంసి ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తును ఆదా చేయడమే కాకుండా ఆర్థికపరమైన లాభాన్ని కూడా జీవీఎంసీ చేకూర్చుకుంటుందని తెలిపారు విశాఖ నగరంలో మహిళల్ సౌలభ్యం కొరకు ప్రత్యేకంగా మొబైల్ పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. నగరంలో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించేందుకు భవనాలపై, అపార్టుమెంట్లు పై, గేటెడ్ కమ్యూనిటీ ల వద్ద టెర్రస్ గార్డెన్ మిద్దె తోటలను ఏర్పాటు చేసుకునేందుకు నివాసితులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడమైనదని మేయరు డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు.

## వరల్డ్ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ ర్యాంకింగ్స్‌లో 4వ ర్యాంక్ సాధించిన కెఎల్ హెచ్ సీఎస్ఈ విద్యార్థి



విశాఖపట్నం : తమ కళాశాలలో మూడవ సంవత్సరం బి. టెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్) చదువుతున్న తమ విద్యార్థి పి . వంశీ కృష్ణరాజు ఎల్ 3 సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ (మాస్టర్) సర్టిఫికేషన్‌ను పూర్తి చేయడం ద్వారా అసాధారణమైన ప్రతిభను ప్రదర్శించినట్లుగా కెఎల్ హెచ్ హైదరాబాద్ క్యాంపస్ వెల్లడించింది. ఈ సీ-కౌన్సిల్ యొక్క క్వార్టర్ 3 లీడర్‌బోర్డ్ ర్యాంకింగ్స్ 2023లో నాల్గవ స్థానాన్ని వంశీ పొందాడు. ఎథికల్ హ్యాకింగ్ రంగంలో అగ్రశ్రేణి ప్రతిభను పెంపొందించడంలో కెఎల్ హెచ్ యొక్క అంకితభావాన్ని ఇది వెల్లడి చేస్తుందని కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జి.పి.సారధి వర్మచెప్పారు. సంబంధిత రంగాలలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా సైబర్ సెక్యూరిటీలో నైపుణ్యాన్ని పెంపొందించడంలో కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీగా కెఎల్ హెచ్ హైదరాబాద్ క్యాంపస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు.. సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ ప్రోగ్రామ్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ట్రైనింగ్‌లో అత్యున్నతమైనదిగా ప్రశంసించబడింది, కెఎల్ హెచ్ క్యాంపస్ అత్యుత్తమ విజయాలు సాధించిందని, 2022-23 లో 16 మంది మరియు 2023-24 విద్యా సంవత్సరంలో క్యాంపస్‌లోని 12 మంది విద్యార్థులు గౌరవనీయమైన సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ సర్టిఫికేషన్‌లను పొందారని తెలిపారు.

## భరత్ రాకతో అనకాపల్లి వైసీపీలో జోష్



అనకాపల్లి, మేజర్ న్యూస్: అనూహ్యంగా తెరపైకి వచ్చిన మనసాల ధనమ్మ కుమారుడు భరత్ కుమార్ రాకతో వైసిపి అనకాపల్లి నియోజకవర్గ క్యాడర్లో జోష్ నెలకొంది .తల్లి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నారు. తల్లి మలశాల ధనమ్మ తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు క్రియాశీలకంగా కసింకోట మండలంలో వంటి చేత్తో రాజకీయాలు నడిపించిన చరిత్ర ఉంది. జడ్పిటిసిగా ఎంపీపీగా దనమ్మ పని చేశారు. తండ్రి మలసాల రమణారావు విశాఖ డైరీ డైరెక్టర్ గా సుదీర్ఘకాలం నుంచి వ్యవహరిస్తున్నారు. వీరు వైసిపీలోకి రావడం వెంటనే అనకాపల్లి టికెట్ కేటాయించడం జరిగి పోయాయి.ఇక భరత్ కుమార్ అత్త గంగుపాం జలజ అనకాపల్లి ఎంపీపీగా పనిచేశారు. మామ గంగుపాం నాగేశ్వరరావు డిసిఎంఎస్ చైర్మన్ గా వ్యవహరించారు. అనకాపల్లి మండలంలో అత్త మామలు రాజకీయంగా కీలక పదవులు నిర్వహించిన వారే. ఇదిలావుంటే మంత్రి గుడివాడ అమర్నాథ్ సిఫారసుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, భరత్ కుమార్ పేరును అనకాపల్లి సమన్వయకర్త గా ప్రకటించారు. అనకాపల్లిలో భారీ ఎత్తున కార్యకర్తలతో పరిచయ కార్యక్రమాన్ని మంత్రి అమర్నాథ్ ఏర్పాటు చేశారు. కసింకోట అనకాపల్లి మండలలతో పాటు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సామాజిక పరంగా కాపు వర్గానికి చెందిన మనసాల భరత్ కుమార్ భవిష్యత్తు రాజకీయాలలో విజయానికి కృషి చేయడానికి క్యాడర్ సమాయత్తమవుతోంది. రాజకీయ అనుభవం లేని భరత్ చాలా కాలంగా అమెరికాలో ఉన్నారు. ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చి అనకాపల్లిలో భవి ష్యత్తుకు సన్నాహాలు చేసుకుంటుంటారు. వ్యూహాలకు పదును పెడుతున్నారు .యువకుడు విద్యావంతుడైన భరత్ ఆర్థికంగా స్థితిమంతుడు కావడం కలిసి వచ్చే అంశం. ఏదేమైనా భరత్ కు సీటు కేటాయించటం యువత క్యాడర్లో జోష్ నెలకొన్నట్లుగానే కనిపిస్తుంది.

## వాల్తేరు డివిజన్ పై స్టేక్ హోల్డర్స్ సమావేశం ఏర్పాటు చెయ్యండి

### రైల్వే మంత్రికి ఉత్తరాంధ్ర చైతన్య వేదిక లేఖ

### దక్షిణ కోస్తా జోన్ వెంటనే ఏర్పాటు చెయ్యండి

**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:**దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో వాల్తేరు డివిజన్ కొనసాగింపు అంశంపై ఉత్తరాంధ్ర కు చెందిన ఎంపీలు, స్టేక్ హోల్డర్లతో వీలయినంత త్వరగా సమావేశం ఏర్పాటు చెయ్యాలని ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ ఎస్ ఎస్ శివ శంకర్ కోరారు. కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినీ కుమార్ వైష్ణవ్ కు బుధవారం ఆయన లేఖ రాశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించి దాదాపు అయిదేళ్లవుతున్నా ఇప్పటివరకు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేయడం ఉత్తరాంధ్ర పట్ల కేంద్రం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. జోన్ ఏర్పాటుకు ముడసర్లోవలోని భూమి కోసమే ఎదురుచూడాల్సిన అవసరం లేదని, రైల్వే స్టేషన్ పక్కన సుమారు 180 ఎకరాల రైల్4భూముల ఉన్నాయని, అక్కడ ఏర్పాటు చేయవచ్చని సూచించారు. వైర్లెస్ కాలనీలో జోనల్ హెడ్ క్వార్టర్స్ నిర్మాణానికిపరిశీలించి డిజైన్ కూడా రూపొందించారని, అయితే ఇప్పుడు ఆ ప్రతిపాదన పక్కన పెట్టి ముడసర్లోవ భూముల కోసం జోన్ ఆలస్యం చేయడం దారుణమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన వాల్తేరు డివిజన్ ను రద్దు చేయవద్దని ఆ లేఖలో శివ శంకర్ కోరారు. వాల్తేరు డివిజన్ పై రైల్వే మంత్రిత్వశాఖ ఉత్తరాంధ్ర ఎంపీలు, స్టేక్ హోల్డర్లతో వీలయినంత త్వరగా విశాఖలో ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## భావితరాల భవిష్యత్తు కోసం రాష్టానికి జగనన్న కావాలి: అవంతి



భీమునిపట్నం, జనవరి 03, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అందిస్తున్న నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా 3వ వార్డు లో వార్డు ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి విచ్చేసిన అవంతికి స్థానికులు నాయకులు సాదర స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా అంచనా విలువ రూ.19.80 లక్షలు జీవియంసి సాధారణ నిధులతో 3వ వార్డు ఎగువపేట నూకాలమ్మ దేవాలయం. అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి లో బాగంగా వైసిపి పార్టీ జెండా ను అవంతి చేతులు మీదుగా ఎగురవేసి ఈ నాలుగున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధి పై చేసిన ఖర్చు ను తెలియపరచే ప్లెక్సీ ని అవంతి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలన లా దళారీ వ్యవస్థ తో పాటు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రతీ అవసరానికి ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ విధానం లేకుండా నేరుగా మీకే పథకాలు అందాలంటే మళ్ళీ ఆంధ్రా లో ముఖ్యమంత్రి గా జగనన్నే రావాలని ఆయన వస్తే గాంధీ జీ కలలు కన్న స్వరాజ్యం గ్రామ %ఎ%సచివాలయాలు ద్వారా మునపటి కంటే మరింత సేవలు అందించడం జరుగుతుంది. కడుపులో ఉన్న బిడ్డ నుంచి కాటికి కాలు చాచుకొనే పండు అవ్వా తాతల వరుకూ సుభిక్షమైన పాలన అందిస్తున్న జగనన్న మళ్ళీ రావాలి అంటే భీమిలి లో అవంతి అను నన్ను గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు. అనంతరం అవ్వా తాతలు కు నూతన పెన్షన్ లు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన నాయకులు ను అవంతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ 3వ వార్డు వైసిపి శ్రేణులు మైలపల్లి షణ్ముఖరావు, అల్లిపల్లి నర్సింగ రావు, వాసుపల్లి కొండబాబు, సన్యాసి రావు, కదిరి ఎల్లాజీ, ఆర్. ప్రభాకర్ నాయుడు, చంటి,ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారులి

## అవ్వ తాతల సంతోషమే జగనన్న లక్ష్యం



**అక్కయ్యపాలెం జనవరి 3, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 46 వార్డులో బుధవారం పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకను జీవీఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతల వికలాంగుల వితంతువుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను అందచేయడం జరుగుతున్నదన్నారు. తాను చేపట్టినటువంటి ప్రతి అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి గ్రామ వార్డు సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులు ఇంటి వద్దకే చేర్చడంలి జరుగుతుందన్నారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 రూపాయలకు పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ప్రతినెల 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందజేస్తున్నారని,లి గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఇచ్చిన హామీలను ఎక్కడా కూడా వివక్షత చూపకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరిగిందన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి , వార్డువ్యాప్తంగా ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం కల్పించామన్నారు. ఈ విధమైన పాలన అందజేస్తున్న జగనన్నకు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో , కో ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు ,కె.చిన్నా, బి.గోవింద్, స్వామినాయుడు సి ఓ వరలక్ష్మి,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## ఆటో బోల్తా వ్యక్తి మృతి

ఆనందపురం జనవరి 3 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం గండిగుండం నేషనల్ హైవేలో ఫుట్ పాత్ పైకి దూసుకువెల్లి ఆటో పడిన సంఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు అందించిన సమాచారం మేరకు మృతుడు ఆటో డ్రైవర్ గండ్రెడ్డి నర్సింగరావుగా గుర్తించారు. అనంతరం 108 అంబులెన్స్ రప్పించి పోస్టుమార్టం కొరకు ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు అయితే మృతుడు నర్సింగ్ రావు మృతివలన అనాధ అయిన , నాలుగు సంవత్సరాల పాప,

## ఉత్తర నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్రపై సన్నహక సమావేశం



**అక్కయ్యపాలెం జనవరి 3, మేజర్‌న్యూస్:** ముందుగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించిన కె కె రాజు ఈ నెల 6వ తేదీన విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రపై సన్నహక సమావేశం బుధవారం అక్కయ్య పాలెం షాదిఖానా కల్యాణమండపం లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి పూలే 191వ జయంతి వేడుకలు నిరహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.కె రాజు గారు మాట్లాడుతూ ఆనాడు వెనకబడిన వర్గాలను వృద్ధిలోకి తీసుకువచ్చి సమాజంలో సామాజిక రుగ్మతలను తొలగించేందుకు కృషి చేస్తున్న జ్యోతిరావు పూలే గారికి వెన్నంటే ఉంటూనే మహిళలు అక్షరాస్యత సాధిస్తే దేశం మరింత పురోభివృద్ధి చెందే అవకాశముందని భావించిన సావిత్రిబాయ్ పూలే ఆనాడు మహిళా విద్య కోసం, మహిళా సాధికారత కోసం అనేక కృషి చేశారని ఆయన కొనియాడారు. అనంతరం సామాజిక సాధికార బస్సు యాత్ర పోస్టర్, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్ , డిప్యూటీ మేయర్, మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హునుక్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు అల్లు శంకర రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్ల రజని, ఈశ్వరావు, కంటిపాము కామేశ్వరి,వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి-శ్రీనివాస్, ఉష్రశ్రీ వావిలాపల్లి ప్రసాద్, రేయ్యి వెంకటరమణ, భర్కత్ ఆలీ, కె వి యన్ శశికళ, స్టాండింగ్ కమిటీ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ,నీలి రవి,రత్నాకర్, మండల అధ్యక్షులు జీవీ రమని, కృష్ణారావు మాస్టర్,మాజీ కార్పొరేటర్ బులుసు జగదీశ్, సీనియర్ నాయకులు కాశీవిశ్వనాధం, మరిము బి సి కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల ఇన్చార్జులు,యువజన విభాగం అధ్యక్షులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు,తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నా మదర్ ల్యాండ్.



అనకాపల్లి రూరల్, జనవరి 3, మేజర్ న్యూస్: అనకాపల్లి నా మదర్ ల్యాండ్, నా చిన్నతనం అంతా అనకాపల్లి ప్రాంత పరిసరాల్లోనే కొనసాగిందని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. బుధవారం ఆయన నేటి దిన పత్రిక సూర్యతో మాట్లాడుతూ అనకాపల్లి ప్రాంతాన్ని నేను నా చిన్నప్పటి నుంచి చూస్తున్నానని, చాలా వరకు మాకు స్నేహితులు, బంధువులు ఎక్కువగా ఈ పరిసర ప్రాంతాల్లోనే నివసిస్తున్నారని అన్నారు. అందువలనే అనకాపల్లిలో శాశ్వతంగా ఉన్న సమస్యలపై నాకు ఒక అవగాహన ఉందన్నారు. ఎక్కడో పోటీ చెయ్యడం ఎందుకు, నా మదర్ ల్యాండ్ పై ఎందుకు నేను దృష్టి సారించడం లేదు? ఇక్కడే పోటీ చేయాలంటూ స్నేహితులు, బంధువుల నుంచి ఒత్తిడి రావడంతో అనకాపల్లి లోనే పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నాను. వ్యాపార వేత్తగా ఎంత బిజీగా ఉన్నాసరే ఈ ప్రాంతంలో జరిగే శుభకార్యములకు తప్పక హాజరై ఇక్కడి సమస్యలను గురించి బంధువులను, స్నేహితులను తరచుగా అడిగి తెలుసుకోవడం వలన ఇక్కడి సమస్యల పై నాకు అవగాహన ఎక్కువగా ఉందని ఆయన వివరించారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.




మర్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో తొలి మహిళా దినోత్సవ వేడుకలను గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీధర్ పట్నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో స్త్రీ యొక్క పురోగతిని వారి యొక్క విజయాల గురించి వివరించారు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, పురుషులతో సమానంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సీనియర్ సైంటిస్ట్ (సి ఐ ఎస్ ఆర్ ) డాక్టర్ ఎన్.కె ప్రసన్న, పాల్గొని మాట్లాడుతూ సుమారు 200 ఏళ్ల క్రితం వెనుకబడిన విముక్తి కోసం ఆమె తన భర్త జ్యోతిరావు పూలే తో సామాజిక ఉద్యమాన్ని నిర్వహించారు అన్నారు. ఈ క్రమంలో మహిళ గ్రీవెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ దయానా మరియు వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## 9 వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ

### - టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్



**విశాఖపట్నం, జనవరి 03, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు 9 వ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ 49 వ బూత్ లో హిల్ ఏరియా ఇంచార్జి ఒమ్మి రాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల బాగోగులు అడిగి తెలుసుకొన్నారు . ఈ తుక్లక్ పరిపాలన లో అభివృద్ధి సూన్యం అని గ్రామస్తులు చెప్పుకొచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ప్రెవేశా పెట్టిన మాన్ ఫెస్టో ను అమలు చేస్తారని ఇది మొదటి విడత మాన్ ఫెస్టో అని ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఇంటికి 3 గ్యాస్ సైలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళ శక్తి పథకాలను వివరించారు . రానున్నది ప్రజలు మెచ్చే తెలుగుదేశమే అధికారం లోకి వస్తాదని బుడుమూరి గోవింద్ ధీమా వ్యతం చేయారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జ్, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, ఒమ్మిరాజు, మహిళలు కమిటీ కార్యదర్శి మోహిని, పండు, బమ్మిడి మహేష్, కోడిబోయిన బంగారురాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

### - నివాళులర్పించిన ఎంపీ ఎంవీవి సత్యనారాయణ



ఆరిలోవ, జనవరి 3, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 10 వ వార్డు ఆదర్శనగర్, హనుమంతువాక ఎంపీపీ స్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హెచ్ రామకృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు రామన్న పాత్రుడు, ఏపి ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, విశాఖ జిల్లా నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోనీ శివరామకృష్ణ తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యకు ఎంతో కృషిచేసిన తొలి తరం మహిళ సావిత్రిబాయి పూల అని పేర్కొన్నారు. జ్యోతిరావ్ పూలే సతీమణి సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన తొలి తరం మహిళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ లో యువకుడు ఆత్మహత్య

ఆరిలోవ, జనవరి 3, మేజర్ న్యూస్ : ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఉన్నత చదువు చదవాలా. ఉద్యోగం చేసి కుటుంబానికి చేదోడుగా నిలవాలా అనే సందిగ్ధంలో పడ్డాడు. ఏదీ తేల్చుకోలేక చివరికి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. జీవీఎంసీ పన్నెండో వార్డు పరిధి సందరయ్యకాలనీలో తల్లిదండ్రులుతో నివాసముంటున్న తమ్మినేని ప్రవీణ్ కుమార్(19) పాలిటెక్నిక్ ఇటీవల పూర్తి చేశాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఉద్యోగం చేయాలనుకొన్నాడు. కానీ తల్లిదండ్రులు మాత్రం ఇంజనీరింగ్ చదువుకోవాలని సూచించారు. దీనిపై వారి కుటుంబీకుల మధ్య కొద్ది రోజులగా ఈ తతంగం జరుగుతోంది. దీంతో మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి బుధవారం ఉదయం తిరిగి వచ్చాడు. ఎక్కడకి వెళ్లావని తల్లి నిలదీయడంతో స్నేహితుడు ఇంట్లో ఉండి వచ్చానని చెప్పాడు. దీంతో ప్రవీణ్ న్ను మందలించారు. అనంతరం ఉదయం ప్రవీణ్ తల్లి కృష్ణవేణి ఆరిలోవలో తాను పనిచేస్తున్న స్కూల్ కు వెళ్లిపోయారు. ఇంట్లో ఎవ్వరూలేకపోవడంతో ఒంటరిగా ఉన్న ప్రవీణ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. కృష్ణవేణి స్కూల్ నుంచి మధ్యాహ్నం ఇంటికి వెళ్లి చూసేసరికి ఫ్యాన్కు వేలాడుతున్నాడు. అప్పటికీ కొన ఊపిరితో కాలు కదుపుతున్న ప్రవీణ్ స్థానికులు సహాయంతో కిందకి దింపి ఆటోలో విమ్స్ కు తరలించారు. అక్కడకు వెళ్లిన కొద్ది సేపటికే చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. మృతుడు తండ్రి ఆదినారాయణ కూలీ పని చేస్తున్నాడు. మృతుడి అక్క బీఫార్మశీ చదువుతుంది. దీనిపై తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

## స్త్రీలపై జరిగిన అకృత్యలను ఆపేదేవారు.....



తగరపువలస జనవరి 3 మేజర్ న్యూస్... భారదేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళ అయినా మహిళలకు రక్షణకు కరువు అయ్యింది అని బొండపల్లి దేవి జనసేన మహిళ నాయకురాలు అన్నారు. ఉమ్మడి జనసేన - టిడిపి ఆధ్వర్యంలో తగరపువలస 1%ర% వార్డ్ అంబేద్కర్ కూడలి వద్ద ఈరోజు సాయంత్రం జరిగిన నిరసనలో భీమిలి నియోజకవర్గ నాయకులు బొండపల్లి దేవి మాట్లాడుతూ విశాఖలో రెండు రోజుల క్రితం 4%ష్ట్ర% టౌన్ ఏరియాలో 17 ఏళ్ళ మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారంపై స్పందించి తీవ్రంగా భావోగ్వేదానికి గురైనది. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళ అయినా మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు, వ్యవస్థలను నిర్వీర్యం చేసే, అధికారులు,పాలకులు ఉన్నంత వరకు రాష్ట్రానికి, దేశానికి ఎప్పటికి రక్షణ ఉండదు అన్నారు. తక్షణమే అధికారులు, పోలీసు యంత్రాంగం నింధితులను కఠినంగా శిక్షపడేలా చర్యలు చేపట్టాలని వ్యాఖ్యానించారు. టిడిపి 1 వార్డ్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక మహిళలకు కనీస భద్రత, రక్షణ లేదంటూ మహిళలపై నడిరోడ్ లో దాడులు, అగాత్యాలు జరుగుతున్నా దిశ చట్టం ఎక్కడుందో తెలియని జాడలో వైసిపి ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఈ నిరసనలో ఉమ్మడి టిడిపి- జనసేన నాయకులు సదానంద్, చంటి, నరవ రామారావు, రాజు నవిరి, సతీష్ రామోజీ, కిరణ్, సురేష్, సింగ్, ప్రసాద్, విద్యార్థినులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు గౌరవనీయులు వేణుంబాకవిజయసాయి రెడ్డి గారిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ

